RNI NO .TGTEL/25/A4366

తెలుగు గళం దినపత్రిక-ఈ69 న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన మంత్రి కొండా సురేఖ



5 లో

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో
పని చేయుటకు నియోజకవర్గాలవారీగా
విలేకరులు కావలెను వాట్సాప్ నెం:
9959812941-9949356387

PUBLISHED: TELANGANA సంపుటి : 01 సంచిక :62 శుక్రవారం 06 ఫిబ్రవరి 2026 ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్ పేజీలు: 08 వెల :05/-

### భారత్‌పైనే ప్రపంచ దృష్టి: ముఖేష్ అంబానీ



2 లో

### 2.5 కోట్ల మంది ఆధార్ నంబర్లను డీయాక్టివేట్ చేసిన యూఐడీఏఐ





2 లో

### భగవంతుడిపై వైసీపీ పగబట్టింది: పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు



2 లో

### మున్సిపల్ ఎన్నికల వేళ.. లెక్కల్లో లేని రూ.4లక్షలు సీజ్





2 లో

### రీల్స్ కోసం రిస్క్.. నిండు ప్రాణం బలి



2 లో

### మున్సిపల్ ఎన్నికల వేళ రేవంత్ రెడ్డి వ్యాఖ్యల చిచ్చు.. సీఎంపై కవిత ఫైర్



2 లో

### సీఎం రేవంత్ సర్టిఫికెట్ వెనక్కి తీసుకోండి.. హార్వర్డ్ యూనివర్సిటీకి బీఆర్ఎస్ నేత, పూర్వ విద్యార్థి లేఖ





2 లో

# టమాటా పంట.. కన్నీరే రైతు కంట..!

## సింగిల్ డిజిట్‌కు పడిపోయిన ధరలు



2 లో

న్యూస్ డెస్క్, 05 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): రెండు తెలుగు రాష్ట్రాల్లో టమాటా రైతుల పరిస్థితి అధ్వాన్నంగా మారింది. నెల రోజుల క్రితం వరకు ఆశాజనకంగా ఉన్న ధరలు ఒక్కసారిగా సింగిల్ డిజిట్‌కు పడిపోవడంతో అన్నదాతలు కన్నీరు పెడుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు కనీసం కోత కూలీలు, రవాణా ఖర్చులు కూడా రావడం లేదని వాపోతున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని పత్తికొండ, ప్యాపిలి మార్కెట్లలో టమాటా ధరలు కనిష్ట స్థాయికి చేరుకున్నాయి. ఇక్కడ కిలో టమాటా కేవలం రూ.4 నుంచి రూ.5 వరకు మాత్రమే పలుకుతోంది. గత నెలలో రూ.30 నుంచి రూ.40 వరకు పలికిన ధరలు ఇలా ఒక్కసారిగా పడిపోవడంతో రైతులకు ఏ చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది. ఇక కొందరు రైతులు గిట్టుబాటు ధర లేక పంటను మార్కెట్‌కు తీసుకురాకుండా పొలాల్లోనే వదిలేస్తుండగా మరికొందరు రోడ్లపైన పారబోసి తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు.

అతపెద్ద మార్కెట్ మదనపల్లిలోనూ అంతే..

ఆసియాలోనే అతిపెద్ద టమాటా మార్కెట్‌గా పేరుగాంచిన మదనపల్లి లో కూడా ధరల పతనం కొనసాగుతోంది. నాణ్యతను బట్టి కిలో రూ.8 నుంచి రూ.13 మధ్య సేల్ అవుతోంది. పొరుగు రాష్ట్రాల నుంచి ఆర్డర్లు తగ్గడం, స్థానికంగా దిగుబడి పెరగడం ఈ ధరల పతనానికి ప్రధాన కారణమని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అదేవిధంగా తెలంగాణలోని పలు రైతు బజార్లలో రూ.10 చొప్పున క్రయవిక్రయాలు జరుగుతున్నాయి.

## మేడారంలో లైంగిక దాడి ఆరోపణలు.. జాతీయ మహిళా కమిషన్ సీరియస్



2 లో

న్యూస్ డెస్క్, 05 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): ములుగు జిల్లాలో జరిగిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా 13 ఏళ్ల బాలికపై జరిగినట్లుగా వస్తున్న అత్యాచార వార్తలపై జాతీయ మహిళా కమిషన్ తీవ్రంగా స్పందించింది. ఈ అమానుష ఘటనపై కమిషన్ సుమోటోగా కేసు నమోదు చేయడమే కాకుండా, వాస్తవాలను నిగ్గుతేల్చేందుకు ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో, ఇతర మాధ్యమాల్లో వస్తున్న కథనాల ప్రకారం..మేడారం జాతరలో ఒక మైనర్ బాలికపై ఐదుగురు ఛత్తీస్‌గఢ్ యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లుగా ఆరోపణలు వచ్చాయి.

# గ్రామ పంచాయతీలకు మహర్దశ

## కేంద్రం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల





- తొలి విడతగా రూ.259.36 కోట్లు
- ఎన్నికల ఆలస్యం వల్ల నిధుల నిలుపుదల
- రేవంత్ సర్కార్ చర్యలతో మారిన పరిస్థితి
- కొత్త సర్పంచ్‌లకు ఊరట
- కేంద్రంతో సంప్రదింపుల తర్వాతే విడుదల
- మొత్తం రూ.3 వేల కోట్ల నిధులు రావాల్సి ఉంది
- గ్రామాభివృద్ధికి నిధుల వినియోగం

మిగతావి 2 లో

**న్యూస్ డెస్క్, 05 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్)**

తెలంగాణలో కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లకు కేంద్ర ప్రభుత్వం భారీ శుభవార్త అందించింది. ఎప్పటి నుంచో గ్రామ పంచాయతీలకు రావాల్సిన బకాయిలకు సంబంధించి కీలక ప్రకటన వెలువరించింది. 15వ ఆర్థిక సంఘం నిధులను తాజాగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. తొలి విడతలో భాగంగా రూ.259.36 కోట్లను విడుదల చేసింది. గ్రామ పంచాయతీ ఎన్నికలు ఆలస్యం కావడంతో.. ఇన్ని రోజులుగా ఈ 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయకుండా కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు విడుదల చేసింది. పంచాయతీల పదవీ కాలం పూర్తి అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించకపోవడంతో నిధుల విడుదలను కేంద్రం నిలిపివేసింది.

## ప్రధాని మోడీపై దాడికి విపక్షాల కుట్ర.. లోక్‌సభ సెక్రటేరియట్ బిగ్ స్టేట్‌మెంట్



2 లో

న్యూస్ డెస్క్, 05 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): ప్రధాని నరేంద్ర మోడీ పై దాడికి విపక్షాలు కుట్ర చేశాయని లోక్‌సభ సెక్రటేరియట్ సంచలన ప్రకటన విడుదల చేసింది. మహిళా విపక్ష ఎంపీలు అంతా కలిసి మోడీ కుర్చీని చుట్టిముట్టి అటాక్ చేసేందుకు ప్లాన్ చేశారంటూ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఊరట.. సింగిల్ బెంచ్ ఆదేశాలను కొట్టేసిన డివిజన్ బెంచ్





2 లో

న్యూస్ డెస్క్, 05 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): తెలంగాణలో గ్రూప్-1 నియామక ప్రక్రియకు సంబంధించి గత కొంతకాలంగా కొనసాగుతోన్న ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. ఎంపికైన అభ్యర్థులకు భారీ ఊరటనిస్తూ తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ కీలక తీర్పును వెలువరించింది. గ్రూప్-1 నియామకాలపై గతంలో సింగిల్ బెంచ్ విధించిన స్టేను సీజే ధర్మాసనం

## భారత్ ఎక్కడి నుంచైనా చమురు కొనుగోలు చేయవచ్చు.. రష్యా కీలక స్పందన





2 లో

న్యూస్ డెస్క్, 05 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): భారత్, అమెరికా మధ్య నిర్ణయాత్మకమైన ట్రేడ్ డీల్ జరగడం కీలక పరిణామం గా మారిన విషయం తెలిసిందే. ఇరు దేశాల మధ్య కుదిరిన ఈ ఒప్పందంతో భారత్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై అమెరికా సుంకాలను 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గించింది. అయితే ఒప్పందం నేపథ్యంలో భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే అంశంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. భారతదేశం తన చమురు అవసరాల కోసం ఏ దేశం నుంచి అయినా ముడి చమురు కొనుగోలు చేసే స్వేచ్ఛను కలిగి ఉందని రష్యా స్పష్టం చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ ఈ మేరకు స్పందించారు.

రష్యాతో చమురు కొనుగోళ్లను నిలిపివేసి, అమెరికా, వెనిజులా నుంచి చమురును కొనుగోలు చేసేందుకు ప్రధాని నరేంద్ర మోడీ అంగీకరించారని, తద్వారా భారత్‌పై సుంకాలను తగ్గిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఈ ఒప్పందం వల్ల ఉక్రెయిన్ యుద్ధం ముగియడానికి సహాయపడుతుందని ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలపై స్పందిస్తూ, "భారత్ తన చమురు సరఫరాదారులను వైవిధ్య పరచుకోవడం లో మాకు కొత్తేమీ కనిపించడం లేదు" అని పెస్కోవ్ అన్నారు. '

## ఐదు 'తేజస్ మార్క్ 1ఏ' విమానాలు సిద్ధం.. పంపిణీపై హెచ్ఏఎల్ స్పష్టత





2 లో

న్యూస్ డెస్క్ 05 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): భారత వైమానిక దళం హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌తో చేసుకున్న ఒప్పందంలో భాగంగా ఐదు 'తేజస్ మార్క్ 1ఏ ' విమానాలు సిద్ధం అయినట్లు ప్రకటన విడుదలైంది. ఐఏఎఫ్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న స్వదేశీ యుద్ధ విమానాల పంపిణీపై హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (ఎచ్ఏఎల్) కీలక ప్రకటన చేసింది. మార్కెట్‌లో, సోషల్ మీడియాలో డెలివరీ ఆలస్యంపై వస్తున్న వార్తలపై స్పందించిన సంస్థ, ప్రస్తుత స్థితిగతులను అధికారికంగా వెల్లడించింది.

పంపిణీకి సిద్ధంగా ఉన్న ఐదు విమానాలు

హెచ్ఏఎల్ విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. ప్రస్తుతం ఐదు తేజస్ మార్క్ 1ఏ యుద్ధ విమానాలు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నాయి. ఒప్పందం కుదుర్చుకున్న ప్రకారం.. అన్ని రకాల సాంకేతిక సామర్థ్యాలు, స్పెసిఫికేషన్లను ఈ విమానాల్లో పొందుపరిచినట్లు సంస్థ స్పష్టం చేసింది. వీటిని భారత వైమానిక దళానికి అప్పగించేందుకు అవసరమైన అన్ని ప్రక్రియలు తుది దశలో ఉన్నాయని, త్వరలోనే ఇవి వాయుసేన అమ్ములపొదిలోకి చేరనున్నాయని హెచ్ఏఎల్ తెలిపింది.

# రీల్స్ కోసం రిస్క్.. నిండు ప్రాణం బలి

న్యూస్ డెస్క్, 05 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): ప్రస్తుతం యువత సోషల్ మీడియాను ఎంతలా ఫాలో అవుతున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇన్స్టా, ఫేస్‌బుక్, ట్విట్టర్ , యూట్యూబ్ షార్ట్స్ లలో తమ వీడియోలు షేర్ చేసుకుని ఎక్కువ లైక్, వ్యూస్ రావాలని తెగ ఆరాటపడుతుంటారు. ఎలాగైన పాపులర్ కావాలనే ఉద్దేశంతో రీల్స్ పిచ్చి హద్దులు దాటుతుంది. లైక్స్, షేర్లు, వ్యూస్ కోసమే లక్ష్యంగా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. రీల్స్ మోజులో యువత ఆగం అవుతుందనడంలో అతియోశక్తి లేదు. ఎందుకంటే ఇటీవల కాలంలో చోటుచేసుకుంటున్న వరుస ఘటనలే చెబుతున్నాయి. క్షణాల్లో వైరల్ కావాలన్న ఆలోచనతో ప్రమాదకర స్టంట్లు చేస్తూ ప్రాణం మీదకు తెచ్చుకుంటున్నారు.

ఇదిలా ఉంటే.. తాజాగా ఆంధ్రప్రదేశ్ లో చోటుచేసుకున్న ఓ ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఇన్స్టాగ్రామ్ రీల్స్ పిచ్చి ఓ యువకుడి ప్రాణం తీసింది. ఎక్కువ వ్యూస్ వస్తాయనే ఆశతో బైక్ పై తన స్నేహితుడిని వెనుకల కూర్చొబెట్టుకుని విన్యాసాలు చేస్తూ ముబారక్(20) అనే యువకుడు అదుపుతప్పి కింద పడిపోయాడు. ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. ముబారక్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. బైక్ వెనుక ఉన్న మరో యువకుడికి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం బెంగళూరు తరలించారు. కడపలో ఈ ఘటన చోటుచేసుకుంది. సోషల్ మీడియా మోజులో ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# భారత్ ఎక్కడి నుంచైనా చమురు కొనుగోలు చేయవచ్చు.. రష్యా కీలక స్పందన

మొదటి పేజీ తరువాయి

"భారత్‌కు రష్యా మాత్రమే ఏకైక చమురు సరఫరాదారు కాదని ప్రపంచ ఇంధన నిపుణులందరికీ తెలుసు. భారత్ ఎప్పుడూ వివిధ దేశాల నుంచి చమురును కొనుగోలు చేస్తూనే ఉంటుంది, కాబట్టి ఇందులో వింతేమీ లేదు" అని ఆయన వివరించారు.

రష్యా చమురు నిలిపివేతపై లేని అధికారిక ప్రకటన

రష్యా నుంచి చమురు కొనుగోళ్లను ఆపివేస్తున్నట్లు భారత్ నుంచి తమకు ఎటువంటి అధికారిక సమాచారం అందలేదని క్రెమ్లిన్ తెలిపింది. ట్రంప్‌తో ఫోన్ సంభాషణ తర్వాత సుంకాల తగ్గింపును స్వాగతించిన ప్రధాని మోడీ, రష్యా చమురు నిలిపివేతపై ఎక్కడా ప్రస్తావించలేదు. ప్రస్తుతం భారత్ తన అవసరాలలో దాదాపు 27% చమురును రష్యా నుంచి దిగుమతి చేసుకుంటున్న విషయం తెలిసిందే. ఒకవైపు అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటూనే, మరోవైపు రష్యాతో తన వ్యూహాత్మక సంబంధాలను బ్యాలెన్స్ చేయడంలో భారత్ తన స్వయంప్రతిపత్తిని చాటుకుంటోందని, ఇందులో భారత్ తన సొంత ఆలోచనతో ట్రంప్ ను ఒప్పించుకుందని, ఇది కేవలం ప్రధాని మోడీకే సాధ్యమని అంతర్జాతీయ రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# మున్సిపల్ ఎన్నికల వేళ రేవంత్ రెడ్డి వ్యాఖ్యల చిచ్చు.. సీఎంపై కవిత ఫైర్



న్యూస్ డెస్క్, 05 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని మర్యాదలను అతిక్రమించి మాట్లాడారని వెలమజాతిని టార్గెట్ చేస్తూ నోటికి వచ్చినట్లు కామెంట్లు చేశారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఫైర్ అయ్యారు. సీఎంగా ప్రమాణం చేసినప్పుడు ఏ బేధ భావం లేకుండా అందరినీ గౌరవిస్తానని రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ఇప్పుడు అవన్నీ మరిచి పోయి ఒక జాతిని టార్గెట్ చేయటం సరికాదన్నారు. రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేకనే ఇలా ఒక జాతిపై విషం చిమ్ముతున్నారని దుయ్యబట్టారు. సీఎం తప్పకుండా ఇలాంటి వైఖరిని మార్చుకోవాలన్నారు.

నీతి, నిజాయితీ ఉంటే రాజీనామా చేయ్:

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరారని ముఖ్యమంత్రి ఆధ్వర్యంలోనే ఆయన కాంగ్రెస్ లో చేరిన విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. గాంధీ భవన్ లో అఫిషియల్‌గా మీటింగ్‌లకు హాజరవుతున్నారని జగిత్యాలలో మున్సిపల్ అభ్యర్థులకు 30 మందికి కాంగ్రెస్ భీ ఫామ్‌లు కూడా ఇచ్చారన్నారు. అలాంటి వ్యక్తికి స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వటం సరికాదన్నారు. సంజయ్ కి నీతి, నిజాయితీ ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ పరంగా ఉన్న హక్కులను ఒక్కొక్కటిగా తుంగలో తొక్కటం, భవిష్యత్ తరాలకు మంచిది కాదన్నారు. వెంటనే స్పీకర్ తమ నిర్ణయాన్ని మార్చుకోవాలని డిమాండ్ చేశారు.

# సీఎం రేవంత్ సర్టిఫికెట్ వెనక్కి తీసుకోండి..

## హార్వర్డ్ యూనివర్సిటీకి బీఆర్ఎస్ నేత, పూర్వ విద్యార్థి లేఖ





న్యూస్ డెస్క్, 05 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఇటీవల హార్వర్డ్ యూనివర్సిటీ అందజేసిన సర్టిఫికెట్‌ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్ నేత, మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన హార్వర్డ్ యూనివర్సిటీ ప్రెసిడెంట్ అలాన్ గార్బర్, డీన్ వీన్‌స్టీన్‌లకు గురువారం ఒక ఈమెయిల్ పంపించారు. హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ పూర్వ విద్యార్థిగా (2012 బ్యాచ్) వర్సిటీ నిర్ణయం పట్ల తాను తీవ్ర దిగ్భ్రాంతికి, ఆవేదనకు గురయ్యానని ఆయన లేఖలో పేర్కొన్నారు.

89 కేసులు.. 50 రోజుల జైలు జీవితం

సీఎం రేవంత్ రెడ్డి ట్రాక్ రికార్డును ప్రస్తావిస్తూ ప్రవీణ్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. 'దేశంలో ఏ సీఎం ఎదుర్కోనన్ని (89) క్రిమినల్ కేసులు రేవంత్ రెడ్డి ఎదుర్కొంటున్నారు. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ప్రకారం ఇందులో 72 సీరియస్ ఐపీసీ కేసులు ఉన్నాయి. 2015లో 'ఓటుకు నోటు' కేసులో ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా దొరికి, దాదాపు 50 రోజులు జైలు జీవితం గడిపిన చరిత్ర ఆయనది' అని లేఖలో వివరించారు. అలాంటి వ్యక్తికి "లీడర్ షిప్ ఇన్ 21స్ట్ సెంచరీ" ప్రోగ్రామ్ సర్టిఫికెట్ ఇవ్వడం అవివేకమని తెలిపారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి ప్రత్యర్థులపై అభ్యంతరకర భాషను వాడుతున్నారని, కుల, మత పరమైన విభజన రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆర్ఎస్పీ ఆరోపించారు.

నైతిక విలువలు, ప్రజాసేవకు కట్టుబడి ఉండాల్సిన హార్వర్డ్ సంస్థ.. ఇలాంటి వారికి గుర్తింపునివ్వడం ద్వారా తన 400 ఏళ్ల చరిత్రను, ప్రతిష్టను దిగజార్చుకుంటోందని విమర్శించారు. ఎటువంటి బ్యాక్‌గ్రౌండ్ వెరిఫికేషన్, ఇంటర్వ్యూ లేకుండా అడ్మిషన్లు ఇవ్వడం చూస్తుంటే.. హార్వర్డ్ కేవలం ఫీజుల కోసమే ఇలాంటి 'షార్ట్ టర్మ్ కోర్సు'లను అమ్ముకుంటున్నట్లుగా అనిపిస్తోందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి చట్టబద్ధత కల్పించేలా ఈ సర్టిఫికెట్లు ఉపయోగపడుతున్నాయని, ఇది నాయకత్వం కాదని, నమ్మకద్రోహమని ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. తక్షణమే రేవంత్ రెడ్డికి ఇచ్చిన సర్టిఫికెట్‌ను రద్దు చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు జరగకుండా అడ్మిషన్ల ప్రక్రియను పునఃసమీక్షించుకోవాలని ఆయన హార్వర్డ్ యాజమాన్యాన్ని కోరారు.

# గ్రామ పంచాయతీలకు మహర్దశ..

## కేంద్రం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో గ్రామ పంచాయితీలకు ఎన్నికలు ఆలస్యం కావడంతో 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల ఆగిపోయింది. ఈ క్రమంలోనే కొన్ని రోజుల క్రితం తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వహించింది. ఆ ఎన్నికల ఫలితాలు వెలువడి.. గ్రామాల్లో కొత్త పాలక వర్గాలు ఏర్పాటు అయ్యాయి. అయితే కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు.. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలు నెరవేర్చుదామంటే ఖజానా ఖాళీగా ఉండటంతో తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. ఈ నేపథ్యంలోనే తాజాగా తొలి విడత నిధులు రిలీజ్ కావడంతో భారీ ఊరట కలిగింది.

పంచాయతీ ఎన్నికలు పూర్తికావడం.. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ అధికారులు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు చేయడంతో ఈ నిధులను విడుదల చేసింది అయితే 15వ ఆర్థిక సంఘం నిధుల కింద.. కేంద్రప్రభుత్వం మొత్తం రూ.3 వేల కోట్ల వరకు తెలంగాణకు ఇవ్వాల్సి ఉండగా.. మొదటి విడతలో భాగంగా ఈ రూ.259.36 కోట్లను విడుదల చేసింది.

కేంద్ర ప్రభుత్వ రూల్స్ ప్రకారం.. ప్రజల చేత ఎన్నికైన సర్పంచ్‌లు ఉంటేనే ఈ ఆర్థిక సంఘం నిధులను నేరుగా గ్రామ పంచాయతీ అకౌంట్లలోకి ట్రాన్స్‌ఫర్ చేస్తారు. ఈ నిధులను గ్రామాల్లో మౌలిక సదుపాయాలకు వినియోగించాల్సి ఉంటుంది. గ్రామాల్లో మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యం, ఇతర అవసరాల కోసం ఖర్చు చేయనున్నారు.

# ప్రధాని మోడీపై దాడికి విపక్షాల కుట్ర..

## లోక్‌సభ సెక్రటేరియట్ బిగ్ స్టేట్‌మెంట్

న్యూస్ డెస్క్, 05 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): ప్రధాని నరేంద్ర మోడీ పై దాడికి విపక్షాలు కుట్ర చేశాయని లోక్‌సభ సెక్రటేరియట్ సంచలన ప్రకటన విడుదల చేసింది. మహిళా విపక్ష ఎంపీలు అంతా కలిసి మోడీ కుర్చీని చుట్టిముట్టి అటాక్ చేసేందుకు ప్లాన్ చేశారంటూ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అందుకే తప్పని పరిస్థితుల్లో స్పీకర్ ఓం బిర్లా, రాష్ట్రపతి ప్రసంగంపై పీఎం మోడీ మాట్లాడకుండానే తీర్మానాన్ని ఆమోదించారని పేర్కొన్నారు.

కాగా, పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా లోక్‌సభలో ఇవాళ అసాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగించాల్సిన సమయంలో విపక్ష సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సభ ప్రారంభమైన కొద్దిసేపటికే విపక్ష సభ్యులు నినాదాలతో హోరెత్తించారు. ముఖ్యంగా విపక్షాలకు చెందిన కొందరు మహిళా ఎంపీలు నేరుగా ట్రెజరీ బెంచీల వైపు దూసుకెళ్లి, ప్రధాని నరేంద్ర మోడీ కూర్చునే కుర్చీని చుట్టుముట్టారు. ప్రధాని సభలోకి రాకుండా అడ్డుకోవడమే లక్ష్యంగా ఈ చర్య ఉన్నట్లు ట్రెజరీ బెంచీ సభ్యులు ఆరోపించారు.

# గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఊరట..

## సింగిల్ బెంచ్ ఆదేశాలను కొట్టేసిన డివిజన్ బెంచ్

మొదటి పేజీ తరువాయి


విచారణ సందర్భంగా ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. గ్రూప్-1 నియామకాలు సక్రమమేనని.. పరీక్ష పారదర్శకంగానే జరిగిందని తేల్చి చెప్పింది. పరీక్షలో అవకతవకలు జరిగినట్లుగా ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది.

అయితే, కాగా, గ్రూప్-1 పరీక్షల నిర్వహణ, కరెక్షన్, బయోమెట్రిక్ నిబంధనల అమలులో లోపాలు ఉన్నాయంటూ పలువురు అభ్యర్థులు గతంలో హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సింగిల్ బెంచ్ ధర్మాసనం గ్రూప్-1 ఫలితాలను రద్దు చేస్తూ సంచలన తీర్పునిచ్చింది. అంతేకాకుండా, జవాబు పత్రాలను తిరిగి మూల్యాంకనం చేయాలని లేదా అవసరమైతే పరీక్షను మళ్లీ నిర్వహించాలని ఆదేశిస్తూ అప్పట్లో నియామకాలపై స్టే విధించింది.

అనంతరం సింగిల్ బెంచ్ తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఎంపికైన అభ్యర్థులు డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేశారు. ఈ క్రమంలోనే ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను ఎత్తివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ప్రభుత్వం వేగంగా స్పందించి ఎంపికైన 562 మంది అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేసింది. అయితే, ఈ నియామకాలు కోర్టు ఇచ్చే తుది తీర్పునకు లోబడి ఉంటాయని ధర్మాసనం అప్పుడే స్పష్టం చేసింది. అయితే వెలువడిన తుది తీర్పుతో 562 మంది గ్రూప్-1 అభ్యర్థులు త్వరలోనే పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు.

# మేడారంలో లైంగిక దాడి ఆరోపణలు..

## జాతీయ మహిళా కమిషన్ సీరియస్



PRESS RELEASE

NCW Takes Cognizance of Alleged Sexual Assault at Medaram Jatara, Telangana; Inquiry Committee Constituted

New Delhi | 04 February 2026: The National Commission for Women has taken cognizance of reports circulating in the media and on social media platforms regarding an alleged sexual assault of a 13-year-old girl during the recent Sammakka Saralamma Jatara festival at Medaram in Mulugu district, Telangana. Some media reports have further alleged that the incident involved a case of gang rape purportedly committed by five youths from Chhattisgarh.

Taking serious note of the matter, Smt. Vijaya Rahatkar, Hon'ble Chairperson of National Commission for Women, has constituted an Inquiry Committee to inquire into the alleged incident. The Inquiry Committee shall be chaired by Ms. Delina Khongdup, Member, NCW. Ms. Kanchan Khattar, Senior Coordinator, NCW, shall serve as a Member of the Committee. The Committee may also be assisted by an advocate nominated by the District Legal Services Authority (DLSA), Mulugu, Telangana. The inquiry proceedings shall commence on 5 February 2025.

The Committee has been mandated to examine the circumstances leading to the alleged incident, assess the action taken by the concerned authorities, interact with relevant officials and persons to ascertain facts, and recommend remedial measures to prevent recurrence of such incidents. The Committee will submit its recommendations to the Commission for appropriate action.

The National Commission for Women reiterates its unwavering commitment to safeguarding the rights, dignity, and safety of women and minor girls and will closely monitor the matter based on the findings of the Inquiry Committee.

For additional information, inquiries may be directed to:

Shri Shivam Garg
Media Advisor
National Commission for Women
Email.: shivamgarg.ncw@nic.in

న్యూస్ డెస్క్, 05 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): ములుగు జిల్లాలో జరిగిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా 13 ఏళ్ల బాలికపై జరిగినట్లుగా వస్తున్న అత్యాచార వార్తలపై జాతీయ మహిళా కమిషన్ తీవ్రంగా స్పందించింది. ఈ అమానుష ఘటనపై కమిషన్ సుమోటోగా కేసు నమోదు చేయడమే కాకుండా, వాస్తవాలను నిగ్గుతేల్చేందుకు ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో, ఇతర మాధ్యమాల్లో వస్తున్న కథనాల ప్రకారం.. మేడారం జాతరలో ఒక మైనర్ బాలికపై ఐదుగురు ఛత్తీస్‌గఢ్ యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లుగా ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనపై జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ విజయ రహాత్కర్ తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ విచారణకు ఆదేశించారు. ఈ ప్రత్యేక విచారణ కమిటీకి చైర్‌పర్సన్‌గా ఎం.ఎస్.డెలీనా ఖోంగ్డుప్ సభ్యులుగా కాంచన్ ఖట్టర్ అదేవిధంగా వారికి ములుగు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ తో నియమించబడిన ఓ న్యాయవాది ఈ కమిటీకి సహకరిస్తారని జాతీయ మహిళా కమిషన్ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి.

అయితే, ఈ కమిటీ ఫిబ్రవరి 5 నుంచి విచారణను ప్రారంభించనుంది. ఘటన జరిగిన పరిస్థితులను పరిశీలించడం, స్థానిక అధికారులతో మాట్లాడి వివరాలు సేకరించడం, ఇప్పటి వరకు పోలీసులు తీసుకున్న చర్యలను కమిటీ పర్యవేక్షించనుంది. పూర్తిస్థాయి విచారణ అనంతరం రిపోర్టును జాతీయ మహిళా కమిషన్ అదజేయనున్నారు.

# టమాటా పంట.. కన్నీరే రైతు కంట..!

## సింగిల్ డిజిట్‌కు పడిపోయిన ధరలు

మొదటి పేజీ తరువాయి

ఓ వైపు రైతు దగ్గర కేవలం రూ.5 లకే కొనుగోలు చేస్తున్న వ్యాపారులు, బహిరంగ మార్కెట్‌లో మాత్రం సామాన్య వినియోగదారుడికి రూ.10 నుంచి రూ.20 వరకు విక్రయిస్తున్నారు. రైతుకు లాభం లేక, అటు వినియోగదారుడికి తక్కువ ధరకే దొరకక.. మధ్యలో దళారులు మాత్రమే లాభపడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

ప్రభుత్వమే ఆదుకోవాలి..

పంటకు పెట్టుబడి లక్షల్లో పెట్టామని.. ఇప్పుడు వందల్లో కూడా రాబడి రావట్లేదని తెలుగు రాష్ట్రాల్లోని టమాటా రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతు బజార్ల ద్వారా నేరుగా కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. గిట్టుబాటు ధర కల్పించి తమను తక్షణమే ఆదుకోవాలి ఆవేదన వ్యక్తం చేశారు.

# భారత్‌పైనే ప్రపంచ దృష్టి: ముఖేష్ అంబానీ

న్యూస్ డెస్క్, 05 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): భారత్ మెరుగైన వృద్ధి, స్థిరమైన నాయకత్వం, కీలక పాలసీ నిర్ణయాలతో ప్రపంచాన్ని ఆకర్షిస్తోందని రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో భారత్ స్థిరమైన రెండంకెల వృద్ధిని సాధించడం సాధ్యమేనని తెలిపారు. బుధవారం 'ఒక కొత్త శకం కోసం పెట్టుబడి' అనే అంశంపై జరిగిన జియోబ్లాక్‌రాక్ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. దేశ దీర్ఘకాలిక వృద్ధి అనేది ఇంధన స్వయం సమృద్ధిని సాధించడంపై ఆధారపడి ఉంటుంది. రాబోయే దశాబ్ద కాలంలో భారత్ ప్రస్తుతం దిగుమతి చేసుకుంటున్న 80 శాతం తన ఇంధన అవసరాలను గణనీయంగా తగ్గిస్తుంది. మౌలిక సదుపాయాల ఖర్చుతో పాటు ఇంధనంపై ఆధారపడటాన్ని తగ్గించుకునేందుకు కూడా దీర్ఘకాలిక పెట్టుబడి లక్ష్యాలు అవసరం. ఇది దేశ ఆర్థిక స్థిరత్వానికి, దేశం వెలుపలి సవాళ్లను ఎదుర్కొనేందుకు చాలా అవసరమని ముఖేష్ అంబానీ స్పష్టం చేశారు. ఇదే సమయంలో దేశంలో పరిశ్రమలకు అవసరమైన మౌలిక సదుపాయాల వృద్ధి కారణంగా స్టార్టప్ కంపెనీలు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఈ వృద్ధి కొనసాగితే భవిష్యత్తులో రిలయన్స్ లాంటి సంస్థలు వందల్లో వస్తాయని అంబానీ వెల్లడించారు.

'ఎరా ఆఫ్ ఇండియా'

ఇదే కార్యక్రమంలో మాట్లాడిన బ్లాక్‌రాక్ సీఈఓ లారీ ఫింక్.. రాబోయే 20-25 సంవత్సరాలు 'ఎరా ఆఫ్ ఇండియా' కొనసాగుతుందని, వచ్చే దశాబ్దంలో లేదా అంతకంటే ఎక్కువ కాలంలో భారత్ 8-10 శాతం వృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని అన్నారు. అందుకే తాను పెట్టుబడి పెట్టాలనుకునే దేశం భారత్ ఒకటేనని, అయితే, భారత్ విదేశీ నిధులపై ఆధారపడాల్సిన అవసరంలేదని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ప్రశంసించిన లారీ ఫింక్, డిజిటలైజ్‌డ్ రూపాయి దేశంలో వాణిజ్యాన్నే మార్చి వేసింది. ఇతర దేశాలు, ముఖ్యంగా అమెరికా కూడా భారత్ కంటే వెనుకబడిపోతోంది. ఈ విషయంలో తమకు ఆందోళనగానే ఉందని పేర్కొన్నారు.

# 2.5 కోట్ల మంది ఆధార్ నంబర్లను డీయాక్టివేట్ చేసిన యూఐడీఏఐ

న్యూస్ డెస్క్, 05 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) ఇప్పటివరకు మరణించిన వ్యక్తులకు చెందిన 2.5 కోట్లకు పైగా ఆధార్ నంబర్‌లను డీయాక్టివేట్ చేసినట్టు వెల్లడించింది. ఆధార్ డేటాబేస్‌ను ఖచ్చితమైన, విశ్వసనీయంగా ఉంచడానికి దేశవ్యాప్తంగా జరుగుతున్న డ్రైవ్‌లో భాగంగా ఈ ప్రక్రియ చేపట్టినట్టు తెలిపింది. ఆధార్ ప్రపంచంలోనే అతిపెద్ద బయోమెట్రిక్ ఐడెంటిటీ వ్యవస్థ, ఇందులో దాదాపు 134 కోట్ల మంది యాక్టివ్ ఆధార్ హోల్డర్లు ఉన్నారు. ఒక వ్యక్తి మరణించిన తర్వాత వారి ఆధార్ నంబర్‌ను డీయాక్టివేట్ చేయడం అవసరం. దీనివల్ల ఐడెంటిటీ మోసాలను కట్టడి చేయవచ్చు. ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలను క్లెయిమ్ చేయడానికి ఆధార్ నంబర్‌ను అనధికారికంగా ఉపయోగించే మోసాలను కట్టడి చేయవచ్చని ఐటీ మంత్రిత్వ శాఖ తెలిపింది. గతేడాది నవంబర్‌లో సైతం 2 కోట్లకు పైగా ఆధార్ నంబర్లను డీయాక్టివేట్ చేసినట్టు యూఐడీఏఐ తెలిపింది. ఈ ప్రక్రియ కోసం యూఐడీఏఐ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (ఆర్‌జీఐ), రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంత అధికారులు, ప్రజా పంపిణీ వ్యవస్థ, జాతీయ సామాజిక సహాయ కార్యక్రమాల నుంచి డేటాను సేకరించింది. మరణించిన వ్యక్తుల ధృవీకరణ రికార్డుల కోసం బ్యాంకులు, ఇతర సంస్థలతో కలిసి పనిచేసే అంశంపైనా యూఐడీఏఐ పరిశీలిస్తోంది.

# ఐదు 'తేజస్ మార్క్ 1ఏ' విమానాలు సిద్ధం..

## పంపిణీపై ఎచ్‌ఏఎల్ స్పష్టత

మొదటి పేజీ తరువాయి

ఇంజిన్ల సరఫరాలో అడ్డంకులు..

ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఈ ప్రాజెక్టులో ఇంజిన్ల సరఫరాపై ప్రధాన అడ్డంకిగా మారిందని అనే వార్తలు వచ్చాయి. ఈ వార్తలపై కూడా హెచ్‌ఏఎల్ స్పష్టత ఇచ్చింది. ఇప్పటికే తొమ్మిది విమానాల తయారీ పూర్తయిందని, అవి పరీక్షా నియమాలను కూడా పూర్తి చేసుకున్నాయని పేర్కొంది. అయితే, వీటికి అమర్చాల్సిన జనరల్ ఎలక్ట్రిక్ ఇంజిన్ల కోసం వేచి చూస్తున్నట్లు హెచ్‌ఏఎల్ స్పష్టం చేసింది. అమెరికాకు చెందిన జిఈ సంస్థ నుండి ఇప్పటివరకు ఐదు ఇంజిన్లు అందినట్లు సమాచారం. మిగిలిన ఇంజిన్లు అందిన వెంటనే ఆ తొమ్మిది విమానాలను కూడా పంపిణీకి సిద్ధం చేస్తామని సంస్థ హామీ ఇచ్చింది.


డిజైన్ సవాళ్లు, వాయుసేనతో చర్చలు

ఒప్పందంలో భాగంగా.. తేజస్ మార్క్ 1ఏ తయారీలో ఎదురైన కొన్ని డిజైన్, డెవలప్‌మెంట్ సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తున్నట్లు హెచ్‌ఏఎల్ ప్రకటించింది. ఈ విషయంలో భారత వైమానిక దళం తో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, విమానాల అప్పగింతను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామని సంస్థ పేర్కొంది. అమెరికన్ వెండర్ జిఈ నుండి ఇంజిన్ల సరఫరాపై సానుకూల ధోరణి ఉందని, భవిష్యత్తులో డెలివరీ ప్రణాళికలు సజావుగా సాగుతాయని ధీమా వ్యక్తం చేసింది.

లక్ష్యాల సాధనపై భరోసా

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి నిర్దేశించుకున్న లక్ష్యాలను ఖచ్చితంగా చేరుకుంటామని హెచ్‌ఏఎల్ తన వాటాదారులకు, భారత ప్రభుత్వానికి భరోసా ఇచ్చింది. వాయుసేన మొత్తం 180 తేజస్ మార్క్ 1ఏ విమానాల కోసం ఆర్డర్లు ఇవ్వగా, పంపిణీ వేగాన్ని పెంచేందుకు నాసిక్, బెంగళూరులో కొత్త ప్రొడక్షన్ లైన్లను కూడా ప్రారంభించారు. మొత్తానికి, ఇంజిన్ల కొరత వల్ల కొంత ఆలస్యం జరిగినప్పటికీ, అత్యాధునిక ఏసా రాడార్, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సూట్‌లతో కూడిన ఈ విమానాలు భారత గగనతల రక్షణను మరింత పటిష్టం చేయనున్నాయి.

# భగవంతుడిపై వైసీపీ పగబట్టింది: పవన్ కల్యాణ్



న్యూస్ డెస్క్, 05 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): భగవంతుడిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పగబట్టిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆరోపించారు. సీఎం చంద్రబాబు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ భేటీ అయిన ఆయన కీలక విషయాలపై చర్చించారు. హిందువులందరూ తిరుమల ను ఏడు కొండలు అని అంటామని, కానీ వాళ్లు రెండు కొండలు అని అంటారని ఆయన తెలిపారు. లడ్డూ నెయ్యిలో బీఫ్, పంది కొవ్వు, ఫిష్ అయిల్ ఉందని ఎన్డీడీబీ రిపోర్టు ఇచ్చిందని, దాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమకు చదవి వినిపించారని పవన్ కల్యాణ్ గుర్తు చేశారు. ఈ అంశంపై చర్చించిన తర్వాతనే తాము మాట్లాడని తెలిపారు. పర్యవసానాలు ఆలోచించిన తర్వాతనే తాము మాట్లాడామని పవన్ పేర్కొన్నారు.

ఐదేళ్లు అధికారం మాదే....ప్రజలు తమకు ఐదేళ్లు అధికారం ఇచ్చారని, అలాంటిది రాజకీయ లబ్ధికోసం మాట్లాడాల్సిన అవసరం తమకు లేదన్నారు. కల్తీ నెయ్యితో అయోధ్యకు లక్ష లడ్డూలు పంపారని, 59 లక్షల కేజీల నెయ్యి కాదని, దాన్ని కల్తీ పామాయిల్ అనాలని పవన్ వ్యాఖ్యానించారు. భోలేబాబా డెయిరీ 58 లక్షల కేజీల పామాయిల్, లక్ష కిలోల రసాయనాలు కొనుగోలు చేసిందని స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో హిందూమతంపై చాలా దాడులు జరిగాయని పవన్ కల్యాణ్ గుర్తు చేశారు.

# మున్సిపల్ ఎన్నికల వేళ.. లెక్కల్లో లేని రూ.4లక్షలు సీజ్

న్యూస్ డెస్క్, 05 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): లెక్కల్లో లేని రూ. 4 లక్షలు పట్టుకున్నట్లు సిరిసిల్ల పట్టణ సీఐ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల పట్టణంలోని మానేరు వంతెన వద్ద ఏర్పాటు చేసిన ఎస్.ఎస్.టి చెక్ పోస్ట్‌లో పోలీసు బృందం గురువారం తనిఖీలు నిర్వహిస్తుండగా సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం పురుమండ్ల వెంకట్ రెడ్డికి చెందిన టీఎస్ 09 ఈఆర్ 7367 నెంబర్ గల అనుమానాస్పదంగా రూ.4 లక్షలు గుర్తించారు. పట్టుకున్న నగదును ఎన్నికల నిబంధనలు, చట్టపరమైన విధానాల ప్రకారం ఎస్.ఎస్.టి బృంద ఇంచార్జి శ్రీకాంత్ పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకొని, ఆ నగదు పూర్తి వివరాల కోసం విచారణ చేస్తున్నట్లు సీఐ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మహిళా సాధికారత దిశగా మార్పు అనివార్యం

మన 75 ఏళ్ల స్వాతంత్ర్య దేశంలో,ఈ స్వర్ణోత్సవ వేళలో ఇంకా మహిళల సమానత్వంపై మాట్లాడుకోవడం ఓ విడ్డూర చర్య అని భావించక తప్పదు.

నాలుగు దశాబ్దాల క్రితమే అంటే 1990 బి92లో జాతీయ మహిళా కమిషన్ పేరుతో ఓ చట్టబద్ధసంస్థను ఏర్పాటు చేశారు.విధివిధానాలను కూడా రూపొందించినారు. అయినప్పటికిని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా మహిళ యొక్క సాధికారత అనుకున్నంత ప్రగతి సాధించలేదు.ఇంకా చర్చాగోష్టులకే పరిమితమైందని చెప్పక తప్పదు.ఈ కమీషన్ ఏర్పాటు చేసింది ప్రధానంగా మహిళల హక్కులను పరిరక్షించడం, వారిపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టడం, మహిళా భద్రత,లింగ వివక్షత,అవసరమైన మహిళా సాధికారత సవరణలు,విధివిధానాల సవరణల రూపకల్పనలు చేయడం కోసం ఏర్పాటు చేసినారు.ఈ జాతీయ మహిళా కమిషన్ లో చైర్మన్, ఐదుగురు సభ్యులు మరియు కార్యదర్శి తదితరులుంటారు. వీరిని కేంద్ర ప్రభుత్వం నియమిస్తుంది.

మహిళల సంక్షేమం కోసం హెల్ప్ లైన్ నెంబర్లు 181,1098,100 ఇవి నిరంతరం అందుబాటులో ఉండే టోల్ ఫ్రీ నెంబర్లు.

రైజ్ ఇండియా ఫౌండేషన్ భారతదేశంలోని అగ్రశ్రేణి మానవతావాద సమూహాల్లో ఒకటి.తక్కువ ఆదాయశీ ఉన్న ప్రాంతాలలో సేవలందిస్తున్న ఈ సంస్థ మహిళా సాధికారత కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు సైతం నిర్వహించింది. అందులో పాఠశాలకు వెళ్లే బాలికలకు మద్దతు ఇవ్వడం. ఆరోగ్య సేవలందించడం.మహిళల కోసం రూపొందించే అవగాహన కార్యక్రమాల్లో ప్రధాన పాత్ర వహిచండశీ ప్రధానమైనవి.మహిళలు పనిసి చోట

వేధింపులు గనుక ఉంటే పోష్ యాక్ట్ (మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టం) ద్వారా ఆన్లైన్ ద్వారా ఫిర్యాదు చేసే, సీబిబాక్స్ పోర్టల్ కూడా అందుబాటులో ఉంచడం జరిగింది.

సమాన పనికి సమాన జీతం అనే వ్యత్యాసం ప్రధానంగా మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుంది. ఈ రోజున అన్ని రంగాలలో స్త్రీలు రాణిస్తున్నప్పటికీ ఇంకా పితృస్వామ్య వ్యవస్థ వేర్లు బలపడినాయని చెప్పక తప్పదు.ప్రతిచోట మహిళలపై చిన్న చూపు ఉందనేది వాస్తవం.ప్రతిచోట పురుషుల ఆదిపత్యమే నడుస్తున్నది.



ఆదది అబల కాదు సబల అని నిరూపించుకున్నప్పటికీ ఇంకా పూర్తిస్థాయిలో ఆమెకు సమన్యాయం అందటం లేదు.

మరీ ముఖ్యంగా ఆర్థిక స్వేచ్ఛకు అల్లంత దూరంలో ఉన్నారనేది జగద్విదితం.

ఇకనైనా ప్రభుత్వం వారికి మరింత ప్రోత్సాహాన్ని ఇవ్వాలి.సామాజికవేత్తలు కూడా కొండంత అండగా నిలవాల్సిన చారిత్రక

సత్యముశీదన్నది వాస్తవం.

ఆ దిశగా మార్పు అనివార్యం.

పరాంకుశం రఘు నారాయణ
గ్రామం :తొర్రూరు
మహబూబాబాద్ జిల్లా
చరవాణి: 9949749987

## సత్తుపల్లి పుర పోరుఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఇరిగేషన్ చైర్మన్ మువ్వా,ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి





సత్తుపల్లి,ఆర్ సి,ఫిబ్రవరి05(తెలుగుగళం)న్యూస్: సత్తుపల్లి మున్సిపాలిటీ 4 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ (గ్రాండ్) మౌలాలి,17 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చవ్వా స్వరూపరాణి ల విజయాన్ని కాంక్షిస్తూ గురువారం ఇంటింటి ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, ఎమ్మెల్యే డా మట్టా రాగమయి దయానంద్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా టి.జి. ఐ.డి.సి.చైర్మన్ మువ్వా విజయబాబు ప్రసంగిస్తూ మన కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అయిన రేషన్ కార్డ్స్, సన్నబియ్యం,ఇందిరమ్మ ఇళ్లు,డ్వాక్రా సంఘాల గురించి వివరించి రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు మన ప్రభుత్వం చేపడుతుందని మున్సిపాలిటీ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ప్రచారం చేయాలని సూచించారు.రాగమయి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి టౌన్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, 4,17 వ వార్డ్ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా, మట్టా అభిమానులు పాల్గొన్నారు.





## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ఎమ్మెల్యే గండ్ర ప్రచారం





తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి: మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 9, 10 వార్డులైన మహబూబ్‌పల్లి, కుందూరుపల్లి, పుల్లూరి రామయ్యపల్లి ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపు కోసం విస్తృత ప్రచారం నిర్వహించారు.సీపీఐ, సీపీఐ(యం) పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అప్పం కిషన్, పుల్లూరి మంజూల-మాధవరావు గెలుపు లక్ష్యంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం సాగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజుకుమార్, సీపీఐ(యం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు,ముఖ్య నాయకులు, ఆయా వార్డుల ఎన్నికల ఇన్‌చార్జీలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పుల్లూరి రామయ్యపల్లి హనుమాన్ టెంపుల్ సెంటర్‌లో నిర్వహించిన పబ్లిక్ కార్నర్ మీటింగ్‌లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడారు. ప్రజా సంక్షేమం, మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొంటూ, అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.

## కేరళలో జరిగే జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు పసుల రాజు ఎంపిక



తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ: తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో తన అద్భుతమైన ఆటతీరుతో క్రీడాభిమానుల ప్రశంసలు అందుకున్న రేగొండ మండలం యువ క్రికెటర్ పసుల రాజు,జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికై రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు.ఇటీవల ముగిసిన రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ స్థిరమైన ప్రదర్శన కనబరచిన రాజు, సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించి జాతీయ జట్టులో చోటు సంపాదించారు.రాష్ట్ర స్థాయిలో కీలక మ్యాచ్‌లలో విజయాలను అందించడంలో పసుల రాజు ప్రధాన పాత్ర పోషించారని కోచ్‌లు పేర్కొన్నారు.ఒత్తిడి పరిస్థితుల్లోనూ ఆత్మవిశ్వాసంతో ఆడి జట్టును ముందుకు నడిపించగలిగే సత్తా ఆయనకు ఉందని వారు తెలిపారు.ముఖ్యంగా కీలక మ్యాచ్‌లలో సాధించిన పరుగులు,సమర్థవంతమైన బౌలింగ్ విశ్లేషణలు ఆయన ఎంపికకు దోహదపడ్డాయని తెలిపారు.వచ్చే నెలలో కేరళ వేదికగా జరగనున్న ఈ ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో తెలంగాణ రాష్ట్రం తరపున పసుల రాజు ప్రాతినిధ్యం వహించనున్నారు.ఈ పోటీలు దేశవ్యాప్తంగా ప్రతిభావంతులైన క్రీడాకారులతో జరిగే అత్యున్నత స్థాయి పోటీలుగా ఉండనున్నాయి.ఈ నేపథ్యంలో పసుల రాజు తన ప్రతిభతో తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని క్రీడాభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.పసుల రాజు జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల స్థానిక క్రీడాకారులు, కోచ్‌లు, క్రీడా సంఘాల ప్రతినిధులు,ప్రజాప్రతినిధులు మరియు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.చిన్ననాటి నుంచే క్రీడలపై ఆసక్తి కనబరచిన రాజు కష్టపడి ఈ స్థాయికి చేరుకోవడం యువతకు ఆదర్శంగా నిలుస్తోందని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి, దేశం తరపున ఆడే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎం పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### -భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు






తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ: ఈ నెల 8వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూపాలపల్లి నియోజకవర్గానికి రానున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా పూర్తి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులకు,పార్టీ నేతలకు సూచించారు.సీఎం పర్యటనలో భాగంగా భూపాలపల్లి నియోజకవర్గంలోని కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారని ఎమ్మెల్యే తెలిపారు.అలాగే గణపురం మండలం చెల్పూరు గ్రామ పంచాయతీ శివారులో నిర్వహించనున్న భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి హాజరుకానున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, హెలీప్యాడ్ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్ సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు.సీఎం పర్యటన దృష్ట్యా అన్ని పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అదేవిధంగా, చెల్పూరు గ్రామ శివారులో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నేతలు, అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.సీఎం పర్యటన భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కీలకంగా మారనుందని ఆయన పేర్కొన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ బొల్లెపల్లి మధు గౌడ్



తెలుగు గళం న్యూస్/ఫిబ్రవరి 5 వరంగల్ జిల్లా:వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ప్రజలు స్పష్టంగా తెలియజేస్తున్నారు. ప్రజల స్పందన, ఇంటింటి ప్రచారంలో వస్తున్న మద్దతు ఇందుకు నిదర్శనం. ఈ సందర్భంగా నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజ్ ప్రజలతో మమేకమై, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలను వివరించారు.వర్ధన్నపేట 7వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి భూక్య శ్రీలత ఇంటింటి ప్రచారంలో పాల్గొని ప్రజల ఆశీస్సులు పొందుతున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో అయినవోలు మాజీ ఎంపిటిసి బొల్లెపల్లి మధు కూడా పాల్గొని, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తన మద్దతును తెలియజేశారు.

## మల్లిక గెలుపు కోసం ముమ్మర ప్రచారం"



ఖమ్మం,ఫిబ్రవరి05(తెలుగు గళం)న్యూస్: ఏదులాపురం మున్సిపాలిటీ గొల్లగూడెం గ్రామం 19 వార్డు బిఆర్ ఎస్ పార్టీ బలపరిచిన సిపిఎం పార్టీ అభ్యర్థి ధనియాకుల మల్లిక ఎన్నికల సందర్భంగా కార్తికేయ రుద్ర హరిత వెంచర్స్ లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అభ్యర్థి శ్రీమతి ధనియాకుల మల్లిక సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్రం పిన్నింటి రమ్య పెరుమాళ్ళపల్లి మోహన్ రావు షేక్ మీరా గణపారపు శ్రీనివాసరావు పురం వీరయ్య అమరావతి పల్లె బోయిన వెంకటేశ్వర్లు గురవయ్య మంగ సుధాకర్ వీరన్న తుళ్ళూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి -సిఐటియూ




ఖమ్మం,ఫిబ్రవరి05(తెలుగు గళం)న్యూస్: కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని విద్యుత్ ప్రవేటికలను నిలుపుదల చేయాలని ఉపాధి హామీ చట్టాన్ని పథకాన్ని మార్చి ఆ పథకం స్థానంలో విబిజి రామ్ జి పేరుతో కొత్తగా వ్యవసాయ కార్మికులకు ఉపాధి లేకుండా చేసేటువంటి దుర్మార్గమైన చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు మరియు జాతీయ ప్రాంతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి నెలలో 12వ తారీఖున జరుగుతున్న దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ మోహన్ రావు పిలుపునిచ్చారు. ఖమ్మం రూరల్ మండలంలో పెద్ద తండాలోని మారుతి మిత్ర కార్ల షోరూం కార్మికు ఉద్యోగుల జనరల్ బాడీ సమావేశం గురువారం రోజు షోరూం దగ్గర నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ మొత్తం కార్మిక వర్గానికి దేశంలో ఉన్న ప్రజానీకానికి అన్యాయాన్ని చేస్తున్నారని దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున సమ్మెలోకి రావాలని పిలుపునిచ్చారు. గురువారం రోజు ఖమ్మం రూరల్ మండలంలో బిల్డింగ్ వర్కర్స్ ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజనం వర్కర్లు హమాలీలు రంగాలలో విస్తృతంగా ఉన్న ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు వీరబాబు రఘు వెంకటేశ్వర్లు రామకృష్ణ నరేష్ వెంకన్న వెంకట పాష ప్రకాష్ ప్రవీణ్ వెంకట్ లక్ష్మి రజిత అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 1వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి తిరుపతి నాయక్ ఇంటింటా ప్రచారం



తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా: మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 1వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తిరుపతి నాయక్ విస్తృతంగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో నేరుగా మమేకమై, వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకుంటూ, వార్డు అభివృద్ధిపై తన దృష్టి, ప్రణాళికలను ప్రజలతో పంచుకున్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ. పేదల జీవితాల్లో ఈ పథకాలు తీసుకొస్తున్న మార్పును తెలియజేస్తూ,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఒకటో వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిపించాలని అభ్యర్థించారు,ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసింది మేమే

## కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి





తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా: బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన 8వ వార్డు అభ్యర్థి బానోతు శిరీష నరేష్ కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేస్తున్న డోర్నకల్ మాజీ శాసనసభ్యులు డిఎస్ రెడ్యా నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ  గత బిఆర్ఎస్ పాలనలో మరిపెడను మున్సిపాలిటీ చేసింది మనమేనని అభివృద్ధి చేసింది కూడా మనమేనని దాని దృష్టిలో పెట్టుకొని మున్సిపాలిటీ ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జి కేసముద్రం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాంపల్లి రవి గౌడ్, అజ్మీర నారాయణ, గంగరబోయిన రమేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధిహామీ చట్టం రక్షణ కోసం సిపిఎం ధర్నా




శ్రీకాకుళం జిల్లా,ఫిబ్రవరి05(తెలుగు గళం)న్యూస్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లాలోని కొత్తూరు మండల పరిషత్ కార్యాలయం ఎదుట గురువారం ఉపాధిహామీ చట్టం రక్షణకు సీపీఎం తన అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేసింది.ఎంపీడీఓ బసవ రాంబాబుకు వినతిపత్రాన్ని ఇచ్చారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రక్షణ కోసం కూలీలందరూ ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో:సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత వాడ పేదల దాహార్తిని తీర్చిన సర్పంచ్ వంట్లా రమేష్"

## ప్రభుత్వం నిధులిచ్చే దాకా ఆగకుండా సైడ్ కాలువలు తీయించిన రమేష్"



సత్తుపల్లి, ఆర్ సి, ఫిబ్రవరి 05 (తెలుగుగళం) న్యూస్: సత్తుపల్లి నియోజవర్గ పరిధిలోని వేంసూరు మండల పరిధిలోని భీమవరం గ్రామశీలో నూతనంగా గెలుపొందిన సర్పంచ్ వంట్లా రమేష్ ప్రజలకు చేరువగా పరిపాలన చేస్తున్నారు.ప్రభుత్వం గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయకపోయినా తనను నమ్మి గెలిపించిన ప్రజలకు అండగా నిలవడమే ధ్యేయంగా తన సొంత సొమ్ముతో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారు. బుదవారం,గురువారం గ్రామంలోని ఎస్సీ కాలనీలోని పేదలు కొన్ని కుటుంబాలకు త్రాగునీటి ఇబ్బంది అని తెలపగా వారి ఇంటి వద్దకు నూతన పైపు లైన్ వేయించి వారి దాహార్తిని తీర్చే దానికి సహకారం అందించారు.అంతే కాకుండా సైడ్ డ్రైనేజీలు లేక మురుగు నీరు నిల్వ ఉండి విష జ్వరాలు వస్తున్నాయని గమనించి ప్రారంభంలోనే జ్వరాలను అరికట్టాలనే ఉద్దేశ్యంతో సొంత సొమ్ముతో సైడ్ కాలువలు తీయించి ప్రజా సేవకుడిగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమాలలో:గ్రామ పంచాయతీ కార్యదర్శి చీకటి చైతన్య,వంట్లా సుబ్బారావు, గరిగంటి సత్యం,గ్రామ పంచాయతీ సిబ్బంది,కల్లూరుగూడెం గ్రామానికి చెందిన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.





# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

## ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి


## భీమగాని గణేష్ సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్"



నల్లగొండ జిల్లా, ఫిబ్రవరి05(తెలుగు గళం) న్యూస్:కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా 10 జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న  జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని నల్గొండ జిల్లా సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ పిలుపునిచ్చారు.

గురువారం తిప్పర్తిలో గ్రామపంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో ఎంపీడీవో గారికి మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో ఎంఈఓ,తహశీల్దార్ లకు ఇచ్చారు.ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలని విభజీ రాంజీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.రైతులకు వ్యతిరేకంగా తెచ్చిన విత్తన విద్యుత్ సవరణ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి కనీస వేతనం 26,000 నిర్ణయించాలని వేతనాలకు సపరేట్ గ్రాండ్ ఏర్పాటు చేయాలని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే ఇవ్వాలని వారికి కనీస వేతనం నిర్ణయించి ఇవ్వాలని అన్నారు కార్మికులపై అధికారుల వేధింపులను అరికట్టాలని, పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం ప్రతి కార్మికులకు కల్పించాలని కార్మిక హక్కుల రక్షణ కోసం జరుగుతున్న ఫిబ్రవరి 12 సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో:డివైఎఫ్ఐ తిప్పర్తి మండల కార్యదర్శి పోకల శశిధర్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు కంచర్ల జానయ్య,పాలడుగు చంద్రయ్య,మధ్యాహ్న భోజనం కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కిన్నెర సైదమ్మ, పోలగోని యాదమ్మ ,రూతమ్మ ,రేణుక, వెంకటమ్మ,సత్తమ్మ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.






# దేవాదాయ భూముల పరిరక్షణపై ధర్మన్నగూడలో మీడియా సమావేశం



తెలుగు గళం న్యూస్ రంగారెడ్డి: రంగారెడ్డి జిల్లా ధర్మన్నగూడ గ్రామంలో భక్తుల ఆరాధనకు కేంద్రబిందువుగా నిలిచిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయానికి చెందిన దేవాదాయ భూముల పరిరక్షణ అంశంపై ధర్మన్నగూడ దేవాదాయ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం గుడి ప్రాంగణంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిటీ తరఫున కరపత్రం, వాల్ పోస్టర్లను విడుదల చేశారు.కమిటీ అధ్యక్షుడు మండల సత్యనారాయణ మాట్లాడుతూ, గుడి భూముల పరిరక్షణ అనే ఏకైక లక్ష్యంతోనే కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. దేవాదాయ భూములు ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లకుండా కాపాడుతామని స్పష్టం చేశారు.కమిటీ కార్యదర్శి బండ మల్లేష్ మాట్లాడుతూ, దేవాదాయ భూములు పరిరక్షించబడినప్పుడే గుడి అభివృద్ధి, నిత్య పూజలు, ఉత్సవాలు మరియు ఇతర ధార్మిక కార్యక్రమాలు సక్రమంగా కొనసాగుతాయని పేర్కొన్నారు. “భూమే లేనప్పుడు గుడి ఎలా అభివృద్ధి అవుతుంది? దేవాదాయ భూములను కాపాడకపోతే రాబోయే తరాలకు ఆలయం ఎలా మిగులుతుంది?” అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సర్వే నెంబర్ 98/2లో ఉన్న 3 ఎకరాల దేవాదాయ భూమిని ఎట్టిపరిస్థితుల్లోనూ వదలబోమని కమిటీ స్పష్టం చేసింది. ఈ భూమికి సంబంధించి ఇప్పటికే ఎండోమెంట్ ట్రిబ్యునల్లో కేసు నడుస్తోందని, కమిటీ తరఫున కోర్టు కేసులో ఇంప్లీడ్ అయి చట్టపరమైన న్యాయపోరాటం కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ భూమి పూర్తిగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికే చెందిందని, ఎలాంటి వ్యక్తిగత హక్కులు లేవని కమిటీ పేర్కొంది.ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బిలకంటి మల్లారెడ్డి, పట్లూరి శశిధర్ రెడ్డి, మండల నర్సింహం (ఎట్టయ్య), మండల గోపాలకృష్ణ, బండ శ్రీనివాస్, పెరుమండ్ల సత్యం, పెరుమండ్ల రమేష్ (పెద్ద), పెరుమండ్ల ధనేష్, మండల జంగయ్య (పెద్దోల్ల), బండ చెన్నయ్య, సోమ అంజయ్య, మండల బాల్‌రాజ్, బుర్రి నరేష్, మండల నరేందర్, పెరుమండ్ల సురేష్, జక్కుల ఆనంద్, పెరుమండ్ల రమేష్ (చిన్న), కొంపోజు సురేష్, అనుమాండ్ల కృష్ణ, జక్కుల బాల్‌రాజ్ తదితరులు హాజరయ్యారు.దేవాదాయ భూముల పరిరక్షణ అనేది కేవలం కమిటీ బాధ్యత మాత్రమే కాకుండా ధర్మన్నగూడ గ్రామ సమస్త ప్రజల సామూహిక బాధ్యత అని కమిటీ స్పష్టం చేసింది.

# స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ఎంపీ కడియం కావ్య విస్తృత ప్రచారం





తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్: జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్లు,ఘనపూర్ గ్రామ 6, 7, 8, 9, 10, 11 వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె వాడవాడకు, ఇంటింటికి తిరిగి ప్రజలను కలుసుకుని కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడం అవసరమని ఆమె పేర్కొన్నారు. గత సంవత్సరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ మంజూరు చేయించుకోవడంతో పాటు అభివృద్ధి కోసం రూ.50 కోట్ల నిధులు సాధించారని తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధిపై ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ప్రత్యేక దృష్టి ఉందని అన్నారు.ఇతర పార్టీల అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి కుంటుపడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.గత పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం స్టేషన్ ఘన్పూర్ అభివృద్ధిలో విఫలమైందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రలోభాలకు లోనుకాకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, కేవలం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.తమ అమూల్యమైన ఓటును చేతి గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.గ్రామాలు, వార్డుల పరిస్థితిని పరిశీలిస్తే డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం, సీసీ రోడ్లు లేకపోవడం వంటి అనేక మౌలిక వసతుల కొరత స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు.ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా చర్చించి, ఇతర ఎమ్మెల్యేలు సాధించలేని నిధులను తీసుకువచ్చి స్టేషన్ ఘన్పూర్ అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఎంపీ



కడియం కావ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అభ్యర్థులు 6వ వార్డు అభ్యర్థి కనకం రమేష్,7వ వార్డు అన్నెపు సుమలత కుమార్,8 వ వార్డు చాతరబోయిన సత్యనారాయణ 9వ వార్డు సొదరపల్లి సంపత్ రాజ్,10వ వార్డు తోకల అనుష రాజు,11వ వార్డు నీల రాజమ్మ గట్టయ్య ఇన్చార్జులు పార్టీ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జనగామ మున్సిపల్ అభివృద్ధిని అడ్డుకున్న బీఆర్ఎస్‌ను ఓడించాలి

## : నాగపురి కిరణ్ కుమార్ గౌడ్

తెలుగు గళం న్యూస్ జనగామ: గత పది సంవత్సరాలుగా జనగామ మున్సిపాలిటీ పరిపాలనను నిర్వీర్యం చేసి ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన బీఆర్ఎస్ పార్టీని రానున్న మున్సిపల్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు.గురువారం జనగామ పట్టణం మూడవ వార్డులో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేస్తున్న సీపీఎం అభ్యర్థి బూడిది జ్యోతి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో మూడో వార్డు నుంచి ఎన్నికైన కౌన్సిలర్ వార్డు సమస్యలను పట్టించుకోకపోవడంతో రోడ్లు లేకపోవడం, మురుగు కాలువలు సరిగా లేకపోవడం, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడం వంటి తీవ్రమైన సమస్యలు నెలకొన్నాయని తెలిపారు.మూడో వార్డులో ఉన్న గార్లకుంటను పార్కుగా అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీలకు నిధులు విడుదల చేసిందని, జనగామ పట్టణానికి వచ్చిన రూ.18 కోట్ల అభివృద్ధి నిధుల్లో సుమారు రూ.1.70 కోట్లు మూడో వార్డుకు కేటాయించారని చెప్పారు.భవిష్యత్తులో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో రోడ్లు, మోరీలు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



వార్డు సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగిన బూడిది జ్యోతిని గెలిపించి ప్రశ్నించే గొంతును మున్సిపాలిటీకి పంపితేనే మూడో వార్డు అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సిటీ గ్రంథాలయ చైర్మన్ కసిరెడ్డి ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నిమ్మతి మహేందర్ రెడ్డి, కాయిదాపురం మహేందర్ రెడ్డి, నూకల బాల్ రెడ్డి, మచ్చ ప్రవీణ్, భూక్య కోటా నాయక్, దామోదర్ రెడ్డి, మచ్చ కుమార్, సీపీఎం నాయకులు సింగారపు రమేష్, ఎండి షబానా, తూటి దేవదానం తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు బాధితులకు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు అందజేసిన చిట్యాల ఎస్సై

**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి చిట్యాల**




ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు తిరిగి అందజేయడంలో చిట్యాల పోలీసులు మరోసారి విజయాన్ని సాధించారు.గురువారం చిట్యాల పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శ్రావణ్ కుమార్ పోగొట్టుకున్న నాలుగు మొబైల్ ఫోన్లను రికవరీ చేసి సంబంధిత బాధితులకు అందజేశారు.వివిధ గ్రామాలకు చెందిన నలుగురు బాధితులు తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నట్లు గతంలో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులపై స్పందించిన పోలీసులు, కేంద్ర ప్రభుత్వ సిఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ సహకారంతో ఫోన్లను ట్రాక్ చేశారు. ఈ ప్రక్రియలో కానిస్టేబుల్ లాల్ సింగ్ కీలక పాత్ర పోషించగా,ఫోన్ల ఐఎంఈఐ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి విజయవంతంగా రికవరీ చేయగలిగారు.రికవరీ చేసిన మొబైల్ ఫోన్ల వివరాలు ఇలా ఉన్నాయి. నవాబుపేటకు చెందిన సర్వ శరత్ కుమార్ ఆగస్టు 2024లో పోగొట్టుకున్న వివో టీ5 ప్రో మొబైల్ ఫోన్, అదే గ్రామానికి చెందిన అనుప మహేష్‌కు చెందిన రెడ్మి నోట్ 12 ప్రో మొబైల్,నవాబుపేటకు చెందిన దువ్వల ప్రవీణ్‌కు చెందిన ఒప్పో మొబైల్ ఫోన్,శాంతినగర్‌కు చెందిన మేకల గణేష్‌కు చెందిన ఒప్పో మొబైల్ ఫోన్‌ను పోలీసులు బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వారు అధైర్యపడకుండా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో లేదా సిఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతతో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సులభంగా గుర్తించవచ్చని తెలిపారు.ఇతరుల మొబైల్ ఫోన్లు దొరికినట్లయితే వెంటనే పోలీసులకు అప్పగించాలని, అక్రమంగా వినియోగించడం నేరమని హెచ్చరించారు.తమ విలువైన మొబైల్ ఫోన్లు తిరిగి లభించడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేస్తూ,ఎస్సై శ్రావణ్ కుమార్‌కు,ఈ కేసులో కీలకంగా పనిచేసిన కానిస్టేబుల్ లాల్ సింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలుగు గళం దినపత్రిక-ఈ69 న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన మంత్రి కొండా సురేఖ



తెలుగు గళం న్యూస్ వరంగల్:మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా తెలుగు గళం దినపత్రిక-ఈ69 న్యూస్ 2026 సంవత్సర క్యాలెండర్ ఘనంగా ఆవిష్కరించబడింది. ఈ కార్యక్రమం మర్యాదపూర్వక వాతావరణంలో నిర్వహించబడగా, పత్రిక ప్రతినిధులు, ఆహ్వానితులు, ప్రముఖులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ..ప్రజలకు ఉపయోగకరమైన సమాచారాన్ని అందిస్తూ ముందుకు సాగుతున్న తెలుగు గళం దినపత్రిక మరియు ఈ69 న్యూస్ సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. క్యాలెండర్‌లో పండుగలు, ముఖ్యమైన తేదీలు, సామాజిక అవగాహన సందేశాలు చేర్చడం ద్వారా ప్రజలకు ఉపయోగపడేలా రూపొందించడం శ్లాఘనీయమన్నారు.మీడియా సంస్థలు సమాజానికి దిశానిర్దేశం చేసే బాధ్యతతో పనిచేయాలని ఆమె ఆకాంక్షించారు.తెలుగు గళం-ఈ69 న్యూస్ ప్రతినిధులు మాట్లాడుతూ పాఠకులకు మరింత చేరువయ్యేలా ప్రతి సంవత్సరం వినూత్నమైన క్యాలెండర్‌ను అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా నాణ్యమైన వార్తలను అందిస్తామని చెప్పారు. కార్యక్రమం అనంతరం మంత్రిని నిర్వాహకులు సన్మానించారు.

## తిరుమల లడ్డూ నెయ్యిలో కల్తీ జరిగి ఉండొచ్చు : వైవీ సుబ్బారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



ఏపీ న్యూస్, 05 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారంలో తాను ఏ తప్పూ చేయలేదని టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. తిరుమల లడ్డూ నెయ్యిలో కల్తీ జరిగిందని సిట్ చెప్పిందని, చర్యలు తీసుకుంటారని ఆయన తెలిపారు. తాను తప్పు చేసి సీఎఫ్టీఆర్ఐకి శాంపిల్స్ ఎందుకు పంపుతామని ప్రశ్నించారు. తప్పు చేస్తే సుప్రీంకోర్టుకు వెళ్లి సీబీఐ విచారణ ఎందుకు కోరతామని నిలదీశారు. టీడీపీ హయాంలోనూ నెయ్యి ట్యాంకర్లను వెనక్కి పంపారని గుర్తు చేశారు. తిరుమల శ్రీనివాసులు విషయంలో రాజకీయాలు చేయకూడదని వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. శ్రీవారి లడ్డూ నెయ్యిలో జంతువుల కొవ్వు కలవలేదని సిట్ తేల్చిందని చెప్పారు. కల్తీ జరిగి ఉండొచ్చుగాని, జంతువుల కొవ్వు కలవలేదన్నారు. తిరుమల భక్తుల మనోభావాలను సీఎం చంద్రబాబు నాయుడు దెబ్బతీశారని ఆరోపించారు. సాక్షాత్తు వెంకటేశ్వర స్వామి లడ్డూ వ్యవహారంపై సీఎం రాజకీయం చేశారని వైవీ సుబ్బారెడ్డి వ్యాఖ్యానించారు.

## 30వ వార్డులో బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి తరఫున గండ్ర జ్యోతి ఇంటింటా ప్రచారం





తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి: భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి జక్కం రవికుమార్ గెలుపు కోసం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గండ్రజ్యోతి గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కారు గుర్తుపై ఓటు వేసి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు.ప్రచారంలో భాగంగా గండ్రజ్యోతి మాట్లాడుతూ,బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భూపాలపల్లి నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందని, ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను సమర్థవంతంగా అమలు చేశామని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వల్ల భూపాలపల్లి రూపురేఖలు పూర్తిగా మారాయని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటివరకు ఇచ్చిన హామీలలో ఒక్కటినీ సరిగా అమలు చేయలేదని విమర్శించారు.ప్రజల సమస్యలను పట్టించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.భూపాలపల్లి అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీనే ప్రజలు ఆశ్రయించాలని, అందుకు కారు గుర్తుపై ఓటు వేసి జక్కం రవికుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి జక్కం రవికుమార్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మందల రవీందర్ రెడ్డి, మండల నాయకులు ధరణి రమణాచారి, కాసర్ల దేవేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లయ్య, మాజీ ఎంపీటీసీ బొడ్డు సమ్మయ్య, గుర్రం సమ్మయ్య, కంకణాల సమ్మిరెడ్డి, బాబర్ భాషతో పాటు పట్టణ నాయకులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 6వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కాలం సునీత రవీందర్ రెడ్డి విస్తృత ప్రచారం



తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా: స్థానిక 6వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కాలం సునీత రవీందర్ రెడ్డి,కార్యకర్తలు నాయకులతో కలిసి గడపగడపకు ప్రచారం విస్తృతంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 6 వ వార్డు ప్రజలకు సేవ చేసుకునే అదృష్టం వచ్చినందుకు హర్షం వ్యక్తం చేస్తూ వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని వార్డులో మురికి కాలువలు నల్ల నీరు కరెంటు పారిశుద్ధ సమస్యలు వివిధ సమస్యలు వెంటనే పరిష్కారం చేసి వార్డు ప్రజలతో మమేకమై కలిసి పోతానని నాకు సేవ చేసే భాగ్యం కల్పించాలని, భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు,పార్టీ లో నాకు సహకరిస్తున్న స్థానిక ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రనాయక్,కి జిల్లా నాయకులు యుగేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి,యువ నాయకులు అభినవరెడ్డికి కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబరీష, మెంచు అశోక్ గౌడ్, కాలం శ్రీనివాస్ రెడ్డి, ఆఫజల్, రమేష్ నాయక్,గుండగని బాబు,ప్రజలు, మహిళలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు గుడ్ న్యూస్.. ఇక నుంచి ఉచితంగానే ఆ ఇంజెక్షన్



ఏపీ న్యూస్, 05 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీ మహిళలకు ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. ఫెర్రిక్ కార్బాక్సీ మాల్టోజ్ (ఎఫ్సీఎం) ఇంజెక్షన్‌ను ఉచితంగా అందించనున్నట్లు ఆరోగ్య శాఖ వెల్లడించింది. ఈ ఇంజెక్షన్‌ను ఇప్పటివరకు బాలింతలకు మాత్రమే ఇస్తోంది త్వరలో గర్భిణీలకూ అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. హీమోగ్లోబిన్ స్థాయి 10 గ్రాముల కంటే తక్కువగా ఉన్న గర్భిణీలకు మాత్రమే ఈ ఇంజెక్షన్ ఇస్తామని ప్రకటించింది. ఒకటి లేదా రెండు ఇంజెక్షన్లతోనే హీమోగ్లోబిన్ స్థాయి పెరిగి రక్తహీనత సమస్య పరిష్కారమవుతుందని భావిస్తోంది. అలాగే అవసరమైన గర్భిణీలకు ఉచిత రవాణా సౌకర్యంగా 'తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్' సేవలను మళ్లీఅందుబాటులో తీసుకుచ్చింది.

జిల్లాలకు ఇంజెక్షన్ల సరఫరా: బాలింతల కోసం ఇప్పటికే 53,500 ఎఫ్సీఎం ఇంజెక్షన్లను ప్రభుత్వం కేటాయించింది. ఇప్పటికే జిల్లాలకు సైతం పంపింది. ప్రతి సీహెచ్‌సీకి 80, ఏరియా ఆసుపత్రులకు 175, జిల్లా ఆసుపత్రులకు 400 చొప్పున ఇంజెక్షన్లను తరలించింది. గర్భిణీల కోసం కేంద్రం కేటాయించిన 18,500 ఇంజెక్షన్లను కూడా త్వరలో జిల్లాలకు పంపేందుకు చర్యలు తీసుకుంటోంది. గర్భిణీలకు ఎఫ్సీఎం ఇంజెక్షన్ ఎలా ఇవ్వాలన్న అంశంపై త్వరలోనే జిల్లాలకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ ఇంజెక్షన్ తీసుకున్న మహిళల్లో హీమోగ్లోబిన్ స్థాయి రెండు నుంచి మూడు శాతం వరకు పెరిగినట్లు ఇప్పటికే గుర్తించింది.

## గుడ్‌న్యూస్ చెప్పిన సర్కార్.. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ప్రమోషన్లు

ఏపీ న్యూస్, 05 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. స్వర్ణ గ్రామం -- స్వర్ణ వార్డు లక్ష్యంగా పనిచేస్తున్న సచివాలయ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని నిర్ణయించింది. సచివాలయ ఉద్యోగుల సేవలను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు ప్రభుత్వం ఉద్యోగుల క్రమబద్ధీకరణ ప్రక్రియను అమలు చేయనుంది. ఇందులో భాగంగా, ప్రస్తుతం గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు స్పష్టమైన కెరీర్ మార్గం కల్పించేందుకు మూడంచెల వ్యవస్థను అమలు చేయాలని నిర్ణయించింది.

ఈ మూడంచెల విధానంతో ఉద్యోగులకు సీనియారిటీ ఆధారంగా పదోన్నతులు కల్పించనున్నారు.. బాధ్యతల విభజన, పనితీరు ఆధారంగా అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోంది. దీని వల్ల ఉద్యోగుల్లో ఉత్సాహం పెరగడంతో పాటు, ప్రజలకు అందే సేవల నాణ్యత మరింత మెరుగుపడనుంది. ఇక, ఉద్యోగుల క్రమబద్ధీకరణలో భాగంగా, ఇతర ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలను గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న అర్హత కలిగిన ఉద్యోగులతో భర్తీ చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. ఇది ఉద్యోగులకు మరిన్ని అవకాశాలు కల్పించడమే కాకుండా, ప్రభుత్వ శాఖల్లో మానవ వనరుల లోటును కూడా తగ్గించనుంది. అయితే, ప్రభుత్వ నిర్ణయంతో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. ఎన్నో ఏళ్లుగా ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులకు ఈ నిర్ణయం ఉత్సాహాన్నిచ్చే పరిణామంగా మారింది. అయితే, ఈ ప్రమోషన్లు, క్రమబద్ధీకరణకు సంబంధించిన వివరమైన మార్గదర్శకాలు త్వరలో విడుదలయ్యే అవకాశం ఉందని అధికార వర్గాలు తెలిపాయి. అర్హతలు, సీనియారిటీ, సేవా కాలాన్ని పరిగణనలోకి తీసుకుని తుది నిర్ణయం తీసుకునే అవకాశముంది.

## తక్కువ ధరకే బంగారు నాణాలు అంటూ రూ.20.25 లక్షలు టోకరా



ఏపీ న్యూస్, 05 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): కృష్ణా జిల్లా పెనమలూరులో తక్కువ ధరకు బంగారు నాణాలు అంటూ ఆశచూపి 20.25 లక్షలకు టోకరా వేసిన ఘటన జరిగింది. విజయవాడలో బస్సు డ్రైవర్ గా నరసరావుపేటకి చెందిన తిరుపతి రెడ్డి పనిచేసున్నారు. పెనమలూరులో తనకు తెలిసిన వ్యక్తి వద్ద బిల్లులు లేని బంగారు నాణాలు ఉన్నాయని ఇటీవల తిరుపతి రెడ్డికి బంధువు నరసింహ రెడ్డి చెప్పారు. తక్కువ ధరకు బంగారం ఇస్తారన్న శ్రీనివాసరెడ్డి అనే వ్యక్తిని పరిచయం చేశాడు బంధువు నరసింహ రెడ్డి. వీడియో కాల్ చేసి శ్రీనివాస్ రెడ్డిని బాధితుడు తిరుపతి రెడ్డి మాట్లాడారు. వీడియో కాల్ లో తన వద్ద ఉన్న కొన్ని బంగారు నాణాలను శ్రీనివాసరెడ్డి చూపించారు. వీడియో కాల్ లో బంగారు నాణాలు చూసి వాటి కొనుగోలుకి బాధితుడు అంగీకరించాడు. 20 గ్రాములున్న 17 నాణాలు 37.40 లక్షల విలువ ఉంటాయని చెప్పగా తన వద్ద 20.50 లక్షల నగదు మాత్రమే ఉందని తెలిపిన తిరుపతి రెడ్డి చెప్పాడు.

ఇక, నగదు తీసుకుని పెనమలూరు శివారు గంగూరు డిమార్ట్ వద్దకు రమ్మని కేటుగాళ్లు చెప్పటంతో ఈనెల 2న రూ.20.50 లక్షల నగదు తీసుకుని పెనమలూరు డిమార్ట్ వద్దకు వెళ్ళి బాధితులు డబ్బులు తీసుకెళ్లగా.. గుర్తు తెలియని వ్యక్తి వచ్చి రోడ్డు అవతల వైపు కారులో నాణాలు ఉన్నాయని చెప్పాడు. నగదు బ్యాగ్ తనకు ఇచ్చి కారు వద్దకు వెళ్లాలని చెప్పటంతో నాణాలు తీసుకునేందుకు తిరుపతి రెడ్డి, మరో బంధువు మల్లారెడ్డి ప్రయత్నించారు. ముందుగా వేసుకున్న పథకం ప్రకారం ఒక్కసారిగా కారుతో నిందితులు కారులో ఉడాయించారు. కారు స్టార్ట్ చేశారని తెలుసుకోని డోర్ ని తిరుపతి రెడ్డి పట్టుకోగా పడిపోయిన తిరుపతి రెడ్డికి గాయాలు అవగా ఆసుపత్రికి తరలించారు. మోసపోయినట్లు గుర్తించి బాధితులు పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## అంబటికి మరో షాక్.. విచారణ వాయిదా




ఏపీ న్యూస్, 05 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): మాజీ మంత్రి అంబటి రాంబాబు కు హైకోర్టు లో నిరాశే మిగిలింది. తనపై నమోదు అయిన కేసుపై ఆయన క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారించిన ధర్మాసనం విచారణను వాయిదా వేసింది. అంబటి రాంబాబుకు సంబంధించి కస్టడీ, బెయిల్ పిటిషన్లు కింద కోర్టులో పీపీ వాదనలు వినిపించారు. దీంతో విచారణను జడ్జి ఈ నెల 11కు వాయిదా వేశారు. కాగా అంబటి రాంబాబు రిమాండ్ ఖైదీగా జైలులో ఉన్నారు. సీఎం చంద్రబాబుపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో ఆయన్ను పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే ఈ కేసును క్వాష్ చేయాలని అంబటి తరపున హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో ధర్మాసనం ఈ రోజు విచారణ చేపట్టింది. తదుపరి విచారణలో కోర్టు ఎలాంటి ఆదేశాలిస్తుందో చూడాలి.

# చిలగడదుంపలను ఇలా తింటున్నారా..? అయితే షుగర్ లెవల్స్ పెరుగుతాయి జాగ్రత్త..!

హెల్త్ న్యూస్, 05 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): మన ఆరోగ్యానికి మేలు చేసే దుంప జాతి ఆహారాల్లో చిలగడదుంపలు కూడా ఒకటి. ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి సహజంగానే తీపి రుచిని కలిగి ఉంటాయి. వీటిలో విటమిన్ ఎ, విటమిన్ సి, మాంగనీస్ వంటి పోషకాలతో పాటు ఫైబర్ కూడా అధికంగా ఉంటుంది. చిలగడదుంపలను తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణ సమస్యలు తగ్గుతాయి. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశం కూడా తక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. వీటిని కాల్చుకుని, వేయించి, ఉడికించి అనేక రకాలుగా ఆహారంగా తీసుకుంటూ ఉంటారు. అయితే వీటిని వండే విధానమే రక్తంలో చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుందని నిపుణులు తెలియజేస్తున్నారు. వాటిని ఎక్కువగా ప్రాసెసింగ్ చేయడంతో పాటు కొన్ని వంట పద్ధతుల కారణంగా చిలగడదుంపల గ్లైసెమిక్ ఇండెక్స్ పెరుగుతుందని అలాంటి సమయంలో వాటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయని నిపుణులు సూచిస్తున్నారు.



వేయిస్తే చక్కెరతో సమానం..

చిలగడదుంపను వండే విధానం గ్లైసెమిక్ ఇండెక్స్ ను ఏవిధంగా ప్రభావితం చేస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం. చిలగడదుంపను కాల్చి వంట చేస్తూ ఉంటారు. తొక్క తీసి కాల్చడం వల్ల దీని గ్లైసెమిక్ ఇండెక్స్ 94 వరకు చేరుకుంటుంది. తద్వారా ఇవి అధిక గ్లైసెమిక్ ఇండెక్స్ ఆహారాల్లో చేరిపోతాయి. కాల్చిన చిలగడదుంపలతో పాటు తెల్లబియ్యం, బంగాళాదుంపలు వంటి వాటిని కలిపి తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు మరింత పెరుగుతాయి. కాల్చిన చిలగడదుంపలు ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికీ షుగర్ వ్యాధి గ్రస్తులు వీటిని కాల్చి తీసుకోకపోవడమే మంచిది. అలాగే చిలగడదుంపలను వేయించడం కూడా మంచిది కాదు. వేయించడం వల్ల వాటిలో ఉండే స్టార్చ్ నిర్మాణం మారుతుంది. వేయించడం వల్ల ఇవి చక్కెరతో సమానంగా మారిపోతాయి. అంతేకాకుండా వేయించడం వల్ల నూనె కారణంగా వచ్చే అధిక క్యాలరీలు కూడా శరీరంలోకి వెళ్తాయి. దీంతో ఆరోగ్యప్రయోజనాలు తగ్గుతాయి. రక్తంలో చక్కెర, బరువు పెరిగే అంశాలను దృష్టిలో ఉంచుకుని వీటిని వేయించి తీసుకోకపోవడమే మంచిది.


ఉడికించి తినడం మంచిది..

చిలగడదుంపలను ఉడికించి తీసుకోవడం అన్నింటి కంటే మంచి పద్ధతని నిపుణులు చెబుతున్నారు. ఉడికించడం వల్ల చిలగడదుంపలు సాధారణం నుండి మధ్యస్థ గ్లైసెమిక్ సూచికలోకి వస్తాయి. ఇవి గ్లూకోజ్ స్థాయిలను కూడా ఎక్కువగా ప్రభావితం చేయవు. ఎక్కువ సమయం ఉడికించడం వల్ల వాటి స్టార్చ్ నిర్మాణంలో మార్పులు వస్తాయి. అలాగే ఉడికించడం వల్ల ఇవి నెమ్మదిగా జీర్ణమవుతాయి. రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. కనుక షుగర్ వ్యాధి గ్రస్తులతో పాటు ఇతరులు కూడా వీటిని ఉడికించి తీసుకోవడమే మంచిదని నిపుణులు చెబుతున్నారు.

అలాగే వీటిని బేక్ చేసి కూడా తీసుకోవచ్చు. బేక్ చేయడం వల్ల ఇవి మధ్యస్థ గ్లైసెమిక్ సూచికలోకి వస్తాయి. వీటిని ఫైబర్ అధికంగా ఉండే కూరగాయలు లేదా ప్రోటీన్ తో కలిపి తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా ఉంటాయి. చిలగడదుంపలు ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికి వీటిని వండే విధానంలో వచ్చే తేడాల వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయని వైద్యులు చెబుతున్నారు. చిలగడదుంపలను కాల్చి, వేయించి తీసుకోవడానికి బదులుగా ఉడికించి, బేక్ చేసి తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి మరింత మేలు కలుగుతుందని వారు సూచిస్తున్నారు.

# ఈ అలవాట్లు మీకు ఉన్నాయా.. అయితే మీ కిడ్నీల ఆరోగ్యం దెబ్బ తింటుంది జాగ్రత్త..!

హెల్త్ న్యూస్, 05 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): మనం తీసుకునే ఆహారంపైనే మన శరీర ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకున్నప్పుడే శరీరంలోని అవయవాలతో సహా మొత్తం శరీరానికి మేలు కలుగుతుంది. అనారోగ్యకరమైన ఆహారం శరీరంలోని అవయవాలకు హానిని కలిగిస్తుంది. మనం తీసుకునే ఆహారం మూత్రపిండాల ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. మూత్రపిండాలు రక్తాన్ని శుద్ధి చేసి అందులో ఉండే విష పదార్థాలను బయటకు పంపిస్తాయి. మూత్రపిండాల ఆరోగ్యం దెబ్బతింటే మొత్తం శరీర ఆరోగ్యం దెబ్బతింటుంది. మనం తీసుకునే ఆహారాలు కొన్ని మూత్రపిండాలపై ఒత్తిడిని కలిగించడంతో పాటు మూత్రపిండాల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల మూత్రపిండాల సమస్యలు తలెత్తుతాయి. మూత్రపిండాల ఆరోగ్యానికి హానిని కలిగించే ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.




జంక్ ఫుడ్స్, ప్రాసెస్డ్ ఫుడ్స్..

జంక్‌ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవడం వల్ల మూత్రపిండాలపై ఒత్తిడి ఎక్కువగా పడుతుంది. వీటిలో ఉప్పుతో పాటు ప్రిజర్వేటివ్స్ ఉంటాయి. ఇవి మూత్రపిండాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయి. ఫ్రెంచ్ ఫ్రైస్, ప్యాక్ చేసిన ఆహారాలు, పిజ్జా వంటివి మూత్రపిండాల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని వైద్యులు చెబుతున్నారు. అలాగే మాంసంలో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. ఈ ప్రోటీన్ మూత్రపిండాలపై ఒత్తిడిని పెంచుతుంది. మాంసాన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల మూత్రపిండాల పనితీరు తగ్గుతుంది. శరీరంలో యూరిక్ యాసిడ్ ఎక్కువగా తయారవుతుంది. ఇది మూత్రపిండాల వైఫల్యానికి దారి తీస్తుంది. కనుక మాంసాన్ని కూడా తక్కువగా తీసుకోవాలి. అదే విధంగా చక్కెర పానీయాలు, తీపి ఆహారాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల కూడా మూత్రపిండాల ఆరోగ్యం దెబ్బతింటుంది. తీపి పదార్థాలు రక్తంలో చక్కెరను పెంచుతాయి. రక్తంలో ఎక్కువగా ఉండే చక్కెర స్థాయిలు మూత్రపిండాలకు హానిని కలిగిస్తాయి.

పండ్లు, కూరగాయలు..

వీటితో పాటు మనలో చాలా మంది సాసేజ్‌లు, బేకన్, ప్యాక్ చేసిన మాంసం, ప్రాసెస్ చేసిన, డీప్ ఫ్రై ఆహారాలను ఎక్కువగా తీసుకుంటున్నారు. ఇవి మూత్రపిండాల ఆరోగ్యాన్ని దెబ్బతీయడంతో పాటు బీపీ, ఊబకాయం వంటి ఇతర అనారోగ్య సమస్యలకు కూడా కారణమవుతాయి. ఇవన్నీకూడా మూత్రపిండాల ఆరోగ్యానికి హానికరం. కనుక ఈ ఆహారాలను తీసుకోవడం చాలా వరకు తగ్గించాలని వైద్యులు చెబుతున్నారు. ఈ ఆహారాలకు బదులుగా మూత్రపిండాలకు మేలు చేసే ఆహారాలను తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. పండ్లు, కూరగాయలు వంటి వాటిని తీసుకోవాలి. సమతుల్యమైన ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకునే ప్రయత్నం చేయాలి. రోజూ 8 నుండి 10 గ్లాసుల నీటిని తాగాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. శరీర బరువు అదుపులో ఉంచుకోవాలి. రక్తపోటు, డయాబెటిస్ వంటి వ్యాధులు అదుపులో ఉండేలా జాగ్రత్త వహించాలి. దీని వల్ల మూత్రపిండాలపై ఒత్తిడి ఎక్కువగా పడకుండా ఉంటుంది. మూత్రపిండాలకు సంబంధించిన పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. ఈ విధంగా సరైన ఆహారం, తగిన జాగ్రత్తలు తీసుకోవడం వల్ల మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, మూత్రపిండాలకు సంబంధించిన అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం కూడా తక్కువగా ఉంటుందని వైద్యులు తెలియజేస్తున్నారు.

## భారత జట్టుతో మ్యాచ్.. పాకిస్తాన్ ప్రధాని కీలక ప్రకటన



స్పోర్ట్స్ న్యూస్, 05 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): టీ20 వరల్డ్ కప్ 2026 టోర్నమెంట్ నేపథ్యంలో ఇండియా, పాక్ మధ్య మ్యాచ్ జరగడంపై సందిగ్ధత నెలకొన్న సంగతి తెలిసిందే. ఇండియా తో మ్యాచ్ ఆడబోమని ఇప్పటికే పాకిస్తాన్ ప్రకటన చేసింది. అయితే 48 గంటల తర్వాత పాకిస్తాన్ తన నిర్ణయాన్ని మార్చుకుంటుందని ఐసీసీ భావించి, ఛాన్స్ కూడా ఇచ్చింది. కానీ పాకిస్తాన్ ఏమాత్రం తగ్గడం లేదు. ఇండియాతో మ్యాచ్ ఆడేందుకు అంగీకారం తెలపడం లేదు పాకిస్తాన్. ఈ మేరకు తాజాగా పాకిస్తాన్ ప్రధాని షరీఫ్ మరోసారి దీనిపై క్లారిటీ ఇచ్చారు. టీ20 వరల్డ్ కప్ లో ఇండియాతో జరిగే మ్యాచ్ ను బహిష్కరిస్తున్నట్లు మరోసారి తేల్చి చెప్పారు పాకిస్తాన్ ప్రధాని షరీఫ్.

బంగ్లాదేశ్ కోసం పాకిస్తాన్ త్యాగం

ఇండియాతో మ్యాచ్ రద్దు చేసుకున్నట్లు షరీఫ్ చెప్పిన ఓ వీడియో కూడా రిలీజ్ చేశారు. బంగ్లాదేశ్ పట్ల సానుభూతి వ్యక్తం చేస్తూ, వాళ్లకు అండగా నిలిచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పాకిస్తాన్ పీఎం షరీఫ్ తెలిపారు. క్రీడల్లో రాజకీయాలకు అసలు తావు లేదని ఆయన వెల్లడించారు. ఇదే సరైన నిర్ణయం అని.. ఇండియాతో జరిగే మ్యాచ్ ను బహిష్కరిస్తున్నట్లు క్లారిటీ ఇచ్చారు. దీంతో పాకిస్తాన్ ప్రధాని షరీఫ్ చేసిన ప్రకటన వైరల్ గా మారింది. పాకిస్తాన్ ప్రధాని షరీఫ్ చేసిన ఈ ప్రకటన నేపథ్యంలో ఐసీసీ స్పందించాల్సి ఉంటుంది. ప్రాథమిక సమాచారం ప్రకారం ఇండియాతో పాకిస్తాన్ మ్యాచ్ జరగకపోతే కోట్లల్లో నష్టం వాటిల్లే ప్రమాదం ఉందట. దాదాపు 4 వేల కోట్ల వరకు నష్టం జరుగుతుందని నేషనల్ మీడియా చెబుతోంది. అయితే ఈ నష్టాన్ని మొత్తం పాకిస్తాన్ క్రికెట్ బోర్డు నుంచి రాబట్టే హక్కు ఐసీసీకి కూడా ఉంటుందట. ఈ మేరకు రూల్స్ స్ట్రిక్ గా ఉన్నట్లు తెలుస్తోంది. మరి పాకిస్తాన్ తీసుకున్న ఈ నిర్ణయం పైన ఐసీసీ ఎలా ముందుకు వెళ్తుందో చూడాలి.

## సంజు శాంసన్ పై ఫ్యాన్స్ తిరుగుబాటు... ఇక కథ మిగిసినట్లే ?




స్పోర్ట్స్ న్యూస్, 05 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): భారత స్టార్ వికెట్ కీపర్ సంజు శాంసన్ కెరీర్ పై నీలి నీడలు కమ్ముకుంటున్నాయి. మొన్నటి వరకు ధ్రువ తారలాగా మెరిసిన వికెట్ కీపర్ సంజు శాంసన్, ఇప్పుడు వాలిపోయిన పువ్వులా మారిపోయాడు. టీ20 వరల్డ్ కప్ 2026 టోర్నమెంట్ కోసం సంజు శాంసన్ ను సెలెక్ట్ చేసినప్పటికీ, అతనికి తుది జట్టులో అవకాశం దక్కడం కష్టమే అంటున్నారు క్రీడా విశ్లేషకులు. న్యూజిలాండ్ తో జరిగిన ఐదు టీ20 సిరీస్ లో మనోడు చెత్త ప్రదర్శన కనబరచడంతో ఈ పరిస్థితి నెలకొంది. దీంతో సంజు శాంసన్ స్థానంలో ఇషాన్ కిషన్ సెటిల్ అవుతాడని అంటున్నారు.

న్యూజిలాండ్ సిరీస్ లో తేలిపోయిన సంజు శాంసన్

భారత్, న్యూజిలాండ్ మధ్య మొన్నటి వరకు 5 టీ20 మ్యాచ్‌లు జరిగాయి. టీ20 వరల్డ్ కప్ 2026 టోర్నమెంటులో భాగంగా భారత జట్టును సంసిద్ధం చేసేందుకు న్యూజిలాండ్ తో 5 టీ20ల సిరీస్ ఫిక్స్ చేసింది భారత క్రికెట్ నియంత్రణ మండలి. దీని కోసం దాదాపు టీ20 వరల్డ్ కప్ ఆడే జట్టును సెలెక్ట్ చేశారు. ఇందులో సంజు శాంసన్ ఉండడమే కాకుండా ప్రతి మ్యాచ్ లో కూడా అవకాశం దక్కించుకున్నాడు. కానీ ఒక్క మ్యాచ్ లో ఆడితే ఒట్టు... ప్రతి మ్యాచ్ లో తన డై హార్ట్ అభిమానులను కూడా హర్ట్ చేసేలా చెత్త ప్రదర్శన కనబరిచాడు సంజు శాంసన్. దీంతో ఇప్పుడు అతనిపై సొంత అభిమానులే తిరుగుబాటు చేసే పరిస్థితి నెలకొంది.

తిరువనంతపురంలో కూడా చేతులెత్తేసిన సంజు

ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ మధ్య చివరి టీ20 తిరువనంతపురంలో జరిగింది. ఇది సంజు శాంసన్ హోమ్ గ్రౌండ్ కావడంతో కచ్చితంగా ఇరగదీస్తాడని అందరూ అనుకున్నారు. తిరువనంతపురం లో ఉన్న అభిమానులు అయితే సంజు కోసం పెద్ద పెద్ద కటౌట్లు ఏర్పాటు చేశారు. ధోని రేంజ్ లో అతన్ని ఊహించుకొని అంచనాలను పెంచేశారు. ఎన్నో డబ్బులు పెట్టి టికెట్లు కూడా కొనుగోలు చేశారు. ఆ రోజున స్టేడియం మొత్తం హౌస్ ఫుల్ అయింది. కానీ చివరికి అందరినీ నిరాశకు గురి చేశాడు సంజు శాంసన్. ఆ మ్యాచ్ లో అర్ధ సెంచరైన చేస్తాడని అందరూ అనుకున్నారు.

కానీ అక్కడ కూడా తేలిపోయాడు. దానికి తగ్గట్టుగానే ఇషాన్ కిషన్ అదే మ్యాచ్ లో సెంచరీతో ఇరగదీశాడు. ఇంకే ముంది టీ20 వరల్డ్ కప్ లో సంజు రిజర్వ్ బెంజ్ కే పరిమితం అవుతాడని అంటున్నారు. ఇషాన్ కిషన్ కచ్చితంగా తుది జట్టులో స్థానం దక్కించుకోవడమే కాకుండా ఓపెనర్ గా సెటిల్ అవుతాడని అంటున్నారు. సంజు పై నమ్మకాన్ని పెంచుకుంటే తమన్ని నట్టేట ముంచాడని ఫ్యాన్స్ కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంకా ఎన్ని ఛాన్సులు ఇస్తారు అంటూ.. తిరుగుబాటు చేస్తున్నారు అభిమానులు.

## క్వీన్స్ కప్పు ఎవరిదో?.. డబ్ల్యూపీఎల్ 2026 ఫైనల్‌లో ఢిల్లీ, ఆర్సీబీ ఢీ



స్పోర్ట్స్ న్యూస్, 05 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): సరిగ్గా రెండేళ్ల క్రితం ఢిల్లీ, బెంగళూరు జట్లు డబ్ల్యూపీఎల్ ఫైనల్‌లో తలపడ్డాయి. అప్పుడు ఆర్సీబీ విజేతగా నిలిచి తొలి ట్రోఫీ ముద్దాడింది. ఇప్పుడు మరోసారి ఆ రెండు జట్లే ఫైనల్ చేరాయి. గతేడాది పేలవ ప్రదర్శనతో తేలిపోయిన ఆర్సీబీ.. ఈసారి రెట్టించిన ఉత్సాహంతో సీజన్‌లో బెస్ట్ టీంగా ఫైనల్ చేరింది. ఢిల్లీ మాత్రం కొత్త కెప్టెన్ జెమీమా రోడ్రిగ్స్ సారథ్యంలో తడబడినా.. అద్భుతమైన పోరాటంతో ఫైనల్‌లో అడుగుపెట్టింది. అదే పట్టుదలతో తొలి ట్రోఫీని ఢిల్లీ అందుకుంటుందా? లేక ఆర్సీబీ తన ఖాతాలో రెండో ట్రోఫీ వేసుకుంటుందా? అనేది గురువారం జరిగే ఫైనల్ మ్యాచులో తేలిపోనుంది.

ఈ సీజన్‌లో ఆర్సీబీ బుల్డోజర్‌లా ఫైనల్‌కు దూసుకొచ్చింది. ట్రోఫీ నెగ్గిన 2024లో కన్నా ఇప్పుడే ఈ టీం బలంగా కనిపిస్తోంది. టేబుల్ టాపర్‌గా నేరుగా ఫైనల్ చేరుకోవడంతో ఆ టీం ప్లేయర్లకు దాదాపు వారం పాటు విశ్రాంతి కూడా లభించింది. దీంతో వాళ్లు రెట్టించిన ఉత్సాహంతో ఫైనల్‌లో అడుగుపెట్టనున్నారు.

అదే సమయంలో చాలా కఠినమైన సవాళ్లను ఎదుర్కొని, ప్రత్యర్థులపై ఉత్కంఠభరిత విజయాలతో ఢిల్లీ ఫైనల్‌కు చేరుకుంది. గత మూడు సీజన్లలో లీగ్ దశను టాప్ ప్లేస్‌లో ముగించి, ఫైనల్స్ ఓడిన ఈ జట్టు.. ఈసారి లీగ్ దశలో బాగా తడబడింది. అయితే టోర్నీ సెకండ్ హాఫ్‌లో అద్భుతంగా పుంజుకొని, వరుస విజయాలతో ఫైనల్‌లో అడుగుపెట్టింది.

ఢిల్లీ రాత మారుస్తారా..?

ఢిల్లీ జట్టు కెప్టెన్‌గా జెమీమా తన మార్కు చూపించడంతోపాటు జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు కీలక ఇన్నింగ్సులు ఆడుతోంది. ఎలిమినేటర్‌లో గుజరాత్‌పై ఆమె ఆడిన 41 పరుగుల ఇన్నింగ్స్ ప్రాముఖ్యత ఏంటో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. లిజెల్లె లీ, షెఫాలీ వర్మ, లారా వోల్వార్ట్ కూడా అద్భుతమైన ప్లేయర్లే. వీళ్లు రాణిస్తే ఢిల్లీ రాత మారి తొలి ట్రోఫీ అందుకోవడం ఆ టీంకు కష్టమేం కాదు.

ఆర్సీబీ బలం

ఇప్పటి వరకు ఆర్సీబీ చాలా సులభంగా మ్యాచులు గెలుస్తూ వచ్చింది. ప్లేఆఫ్స్ బెర్త్ ఖరారైన తర్వాతే రెండు మ్యాచుల్లో ఓడిందీ జట్టు. అయితే ఆ తర్వాత వెంటనే కుదురుకొని మళ్లీ బలంగా కనిపిస్తోంది. ఈ టీంలో కూడా కెప్టెన్ స్మృతి మంధాన కీలకంగా ఉంది. జట్టుకు అద్భుతమైన ఆరంభాలు అందిస్తున్న స్మృతితోపాటు గ్రేస్ హారిస్, జార్జియా వోల్, రిచా ఘోష్ వంటి ప్లేయర్లు ఎలాంటి పరిస్థితి నుంచైనా జట్టును గెలిపించగల సమర్థులే. వీరితోపాటు లారెన్ బెల్, నదైన్ డి క్లర్క్, శ్రేయాంక పాటిల్ వంటి వారు అటు బంతితో, ఇటు బ్యాటుతో మ్యాచ్ ఫలితాన్ని మార్చగలరు. వీరిలో సగం మంది రాణించినా ఆర్సీబీకి రెండో ట్రోఫీ పక్కా.

## మీరాబాయి చానుకు స్వర్ణం.. మూడు జాతీయ రికార్డులు బద్దలు



స్పోర్ట్స్ న్యూస్, 05 ఫిబ్రవరి (తెలుగు గళం న్యూస్): భారత స్టార్ వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను ఏకంగా మూడు రికార్డులు బద్దలు కొట్టింది. యూపీలోని మోడీనగర్‌లో జరిగిన నేషనల్ వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో మీరాబాయి అదరగొట్టింది. మహిళల 48 కేజీల స్నాచ్ విభాగంలో 89 కేజీలు ఎత్తిన ఆమె.. క్లీన్ అండ్ జర్క్‌లో 116 కేజీల వెయిట్ లిఫ్ట్ చేసింది. మొత్తం 205 కేజీలతో స్వర్ణం సాధించడంతోపాటు స్నాచ్, క్లీన్ అండ్ జర్క్, టోటల్.. మూడు విభాగాల్లో జాతీయ స్థాయి రికార్డులు నెలకొల్పింది. 2025 వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో ఆమె టోటల్ 199 కేజీలు ఎత్తి స్వర్ణం నెగ్గగా.. ఇప్పుడు అదనంగా మరో 6 కేజీలు ఎత్తడం గమనార్హం. రెండో స్థానంలో నిలిచిన రాధాసోని.. చాను కన్నా 22 కేజీలు తక్కువ వెయిట్ లిఫ్ట్ చేసింది.

# సినిమా న్యూస్

## నన్ను స్టార్ హీరో చేసిన సినిమా అదే..



సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా దర్శకధీరుడు ఎస్.ఎస్ రాజమౌళి ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న చిత్రం 'వారణాసి'. ఇందులో రుద్రగా, రాముడి పాత్రలో మహేష్ కనిపించనున్నారు. ఇది ఆయన కెరీర్‌లో 29వ చిత్రంగా రూపొందనున్నది. ఇక ఇప్పటి వరకు ప్రాంతీయ చిత్రాలతోనే రికార్డులు బ్రేక్ చేసిన మహేష్ బాబు.. ఇప్పుడు ఏకంగా గ్లోబల్ మార్కెట్‌ని టార్గెట్ చేస్తున్నారు. 'వారణాసి' సినిమాలో మహేష్ బాబు రుద్ర పాత్రలో నటిస్తుండగా.. మందాకినిగా ప్రియాంక చోప్రా, కుంభగా పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనున్నారు.

ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్, టైటిల్ టీజర్‌కు ట్రిమండస్ రెస్పాన్స్ వచ్చింది. ప్రమోషన్స్‌లో భాగంగా రాజమౌళి, మహేష్, ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ కలిసి పలు హాలీవుడ్ ఛానల్స్‌కి ఇంటర్వ్యూలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో మహేష్ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. 'నిజం చెప్పాలంటే, ప్రతి సినిమా ఏదొక మార్పు తీసుకొస్తుంది. నన్ను మార్చిన సినిమాల్లో 'పోకిరి' ఒకటి. అది నన్ను ఒక స్టార్‌ను చేసింది, కాబట్టి సహజంగానే అది ఆ కెరీర్‌ను మార్చిన సినిమా అని చెప్పాలి. 2006లో వచ్చిన ఆ సినిమా చాలా పెద్ద హిట్ అయింది. అది నా జీవితంలో ఎంత మార్పు తెచ్చిందంటే, ఆ సినిమా తర్వాత నేను గందరగోళానికి గురయ్యాను.

ఏం చేయాలో నాకు తెలియలేదు. ఎందుకంటే ప్రేక్షకుల అంచనాలు చాలా ఎక్కువగా ఉండే ఒక దశలోకి వెళ్లిపోయాను. ఆ సమయంలో తర్వాత ఎలాంటి సినిమా చేయాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. కాబట్టి, ప్రతి సినిమా మన మైండ్ సెట్‌ని, ఆలోచనా విధానాన్ని మారుస్తుంది. కానీ ఇప్పుడు 'వారణాసి' సినిమా విషయంలో, ఇంతకముందు లేని అనుభవాన్ని పొందుతున్నాను. ఇది నిజంగా పూర్తిగా భిన్నమైన అద్భుతమైన ఎక్స్ పీరియన్స్' అని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఆయన చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్‌గా మారాయి.

## 'యానిమల్ పార్క్' అప్డేట్ ఇచ్చిన సందీప్ రెడ్డి వంగా




భారతదేశంలో సంచలనం సృష్టించిన 'యానిమల్' సినిమా ఇప్పుడు జపాన్ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. ఫిబ్రవరి 13న జపాన్ థియేటర్లలో ఈ చిత్రం విడుదల కాబోతోంది. ఈ ప్రమోషన్స్ కోసం జపాన్ వెళ్లిన సందీప్ రెడ్డి వంగా, రణ్‌బీర్ కపూర్, అక్కడ మీడియాతో మాట్లాడుతూ సీక్వెల్‌పై భారీ హైప్‌ను క్రియేట్ చేశారు. 'యానిమల్ పార్క్' షూటింగ్ ఎప్పుడు మొదలవుతుంది? కథ ఎలా ఉండబోతోంది? అన్న ప్రశ్నలకు సందీప్ క్లారిటీ ఇచ్చారు. సీక్వెల్‌కు 'యానిమల్ పార్క్' అని పేరు పెట్టడం వెనుక ఉన్న ఉద్దేశాన్ని సందీప్ వివరిస్తూ.. "పార్ట్ 1లో ఒక యానిమల్‌ని చూశారు. కానీ సీక్వెల్‌లో అలాంటి మరిన్ని యానిమల్ క్యారెక్టర్లు ఉండబోతున్నాయి. ముఖ్యంగా అజీజ్ పాత్ర కూడా యానిమల్ లాంటిదే. ఒకేలా కనిపించే ఇద్దరు అన్నదమ్ముల మధ్య జరిగే భీకర పోరాటమే ఈ సినిమా. అందుకే 'యానిమల్ పార్క్' అనే టైటిల్ దీనికి పర్ఫెక్ట్‌గా సరిపోతుందని ఫీలయ్యాను.

నేను ప్రస్తుతం చేస్తున్న ప్రాజెక్ట్ (ప్రభాస్‌తో 'స్పిరిట్') పూర్తయ్యాక, 2027లో ఈ సీక్వెల్ షూటింగ్ ప్రారంభిస్తాం" అని చెప్పారు. ఈ సినిమా మొదటి భాగం కంటే మరింత హింసాత్మకంగా, ఎమోషనల్‌గా ఉంటుందని ఆయన హింట్ ఇచ్చారు. ఇక రణ్‌బీర్ కపూర్ తన ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ.. "నేను మళ్లీ సందీప్ సెట్స్‌లోకి వెళ్లడానికి ఆత్రుతగా ఎదురుచూస్తున్నాను. పార్ట్ 1 షూటింగ్ సమయంలోనే సందీప్ దగ్గర పార్ట్ 2 గురించి పూర్తి స్పష్టత ఉంది. సీక్వెల్‌లో రణ్‌విజయ్ సింగ్‌తో పాటు నెగిటివ్ షేడ్స్ ఉన్న అజీజ్ హక్ పాత్రలో కూడా నేనే నటిస్తున్నాను. మేమిద్దరం నిరంతరం సినిమా ఆలోచనల గురించి చర్చించుకుంటూనే ఉంటాం. వివిధ ఆలోచనలను చర్చిస్తూ ఉంటాం" అని పేర్కొన్నారు. రణ్‌బీర్ డబుల్ రోల్‌లో కనిపించనుండటం, అది కూడా ఇద్దరు ఒకరినొకరు చంపుకోవడానికి సిద్ధపడే క్రూరమైన పాత్రలు కావడంతో ఫ్యాన్స్‌లో అంచనాలు రెట్టింపయ్యాయి.

## దిశా పటానీతో డేటింగ్..?



బాలీవుడ్ హాట్ బ్యూటీ దిశా పటానీ మళ్ళీ వార్తల్లో నిలిచింది. ఈసారి తన సినిమాల కంటే వ్యక్తిగత విషయాల వల్లనే నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. టైగర్ ష్రాఫ్‌తో లాంగ్ రిలేషన్‌షిప్‌కు బ్రేక్ పడిన తర్వాత, ఈ భామ పంజాబీ పాప్ సింగర్ తల్విందర్ సింగ్‌తో ప్రేమలో ఉందంటూ గత కొన్ని రోజులుగా బాలీవుడ్ మీడియా కోడై కూస్తోంది. కృతి సనన్ సోదరి నుపుర్ సనన్ పెళ్లి వేడుకల్లో దిశా, తల్విందర్ జంటగా సందడి చేయడంతో ఈ పుకార్లు షికారు చేశాయి. వీరిద్దరూ కలిసి దిగిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో, దిశా కొత్త ప్రియుడు ఇతడేనంటూ నెటిజన్లు ఫిక్స్ అయిపోయారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న తల్విందర్ సింగ్ ఈ వార్తలపై ఘాటుగానే స్పందించాడు. "మాపై ఇంత త్వరగా అందరి దృష్టి పడుతుందని ఊహించలేదు. మేం ఒకరినొకరు పరిచయమై కొద్ది కాలమే అవుతోంది. ప్రస్తుతం ఒకరి గురించి ఒకరం తెలుసుకునే ప్రయత్నంలో ఉన్నాం. ఇలాంటి పుకార్ల వల్ల వచ్చే ఒత్తిడిని మేం కోరుకోవడం లేదు.

మా మధ్య ఉన్నది కేవలం స్నేహం మాత్రమే. దయచేసి తప్పుడు వార్తలు ప్రచారం చేయకండి" అని తల్విందర్ స్పష్టం చేశాడు.అయితే, ఇంటర్వ్యూ చివరలో యాంకర్ అడిగిన ఓ ప్రశ్నకు తల్విందర్ ఇచ్చిన సమాధానం ఇప్పుడు మరింత ఆసక్తికరంగా మారింది. "మీకు ప్రేమపై నమ్మకం ఉందా?" అని అడగ్గా.. "నేను ప్రతిరోజూ ప్రేమిస్తూనే ఉంటాను, ఇప్పుడు కూడా ప్రేమిస్తున్నాను" అంటూ నవ్వుతూ బదులిచ్చాడు. దీంతో అతను దిశాను ఉద్దేశించే ఈ కామెంట్స్ చేశాడా? అనే చర్చ మళ్ళీ మొదలైంది. కొంతమంది ట్విస్ట్ అదిరిపోయిందని అంటున్నారు. కాగా.. దిశా పటానీ గతంలో మోడల్ అలెగ్జాండర్ అలెక్సిక్‌తో కూడా ఇలాగే సన్నిహితంగా కనిపించింది. అయితే అప్పుడు కూడా అది కేవలం స్నేహమేనని తేలిపోయింది. మరి ఇప్పుడు తల్విందర్ విషయంలో ఇది కేవలం ఫ్రెండ్‌షిప్‌తోనే ఆగిపోతుందా లేక పెళ్లి పీటల వరకు వెళ్తుందా అన్నది? తేలాల్సి ఉంది.

## పెద్ది రాకతో అయ్యగారి వెనకడుగు




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'పెద్ది' విడుదల తేదీ ఖరారైంది. మొదట మార్చి 27న విడుదల కావాల్సిన ఈ చిత్రం, ఇప్పుడు సమ్మర్ కానుకగా ఏప్రిల్ 30, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ మేరకు దర్శకుడు బుచ్చిబాబు సానా అధికారికంగా ప్రకటన విడుదల చేశారు. అయితే, ఈ ప్రకటన అక్కినేని యువ హీరో అఖిల్ సినిమాపై ప్రభావం చూపేలా కనిపిస్తోంది.

అఖిల్ అక్కినేని నటిస్తున్న మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'లెనిన్' సమ్మర్ కానుకగా ఈ ఏడాది మే 1న విడుదల కానున్నట్లు ప్రకటించారు. అక్కినేని ఫ్యామిలీకి మే నెల సెంటిమెంట్‌గా ఉండటంతో ఆ డేట్‌ను లాక్ చేశారు. అయితే, ఇప్పుడు అంతకు ఒక్క రోజు ముందే అంటే ఏప్రిల్ 30న రామ్ చరణ్ 'పెద్ది' బాక్సాఫీస్ బరిలోకి దిగుతుంది. ఇలాంటి సిచుయేషన్‌లో లెనిన్ వచ్చే పరిస్థితి లేదు. అఖిల్ తన సినిమా కోసం కొత్త విడుదల తేదీని వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రామ్ చరణ్ పక్కా మాస్ లుక్‌లో కనిపిస్తున్న 'పెద్ది'పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఏఆర్ రెహమాన్ సంగీతంలో వచ్చిన 'చికిరి చికిరి' సాంగ్ చార్ట్ బస్టర్‌గా నిలిచింది. ఇంతటి భారీ సినిమా విడుదలైన మరుసటి రోజే 'లెనిన్'ను రిలీజ్ చేయడం రిస్క్ అని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. దీనివల్ల థియేటర్ల కేటాయింపులో కూడా సమస్యలు వచ్చే అవకాశం ఉంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మిస్తున్న 'లెనిన్' చిత్రం అఖిల్‌కు అత్యంత కీలకం. అందుకే 'పెద్ది' లాంటి భారీ ప్రాజెక్టుతో పోటీ పడకుండా, సేఫ్ డేట్ కోసం మేకర్స్ ఆలోచిస్తున్నట్లు సమాచారం. త్వరలోనే 'లెనిన్' కొత్త విడుదల తేదీపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.